# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL


## నైరుతి కదలికలో స్వల్ప జాప్యం




సంపుటి : 09 సంచిక : 154 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -14- జూన్ - 2025


## జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు !




స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది

లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు

సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నాం, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది

కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు మంత్రి సీతక్క సూచన

## కేటీఆర్‌కు మరోసారి
# ఏసీబీ నోటీసులు

- ఈ నెల 16న విచారణకు రావాలి
- ఫార్ములా ఈ రేస్ కేసులో ఈ నెల 16న విచారణకు రావాలని నోటీసులు
- రెండోసారి కేటీఆర్‌ను ఏసీబీ విచారించనుంది
- మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది



మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో రెండోసారి కేటీఆర్‌ను విచారించనుంది ఏసీబీ.ఫార్ములా ఈ- కేసులో గత నెల 28న విచారణకు హాజరు కావాలని మే 26న కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు - మిగతా 2 లో

## కేటీఆర్‌కు నోటీసులు, అందాల పోటీలపై స్పందించిన హరీశ్ రావు



ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని తీవ్ర ఆరోపణ

ద్రర్యాప్తు సంస్థలను సీఎం రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని వ్యాఖ్య

ఫార్ములా-ఈ తో రాష్ట్ర ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి

కాంగ్రెస్ అందాల పోటీలతో పరువు తీసిందని వ్యాఖ్య

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన - మిగతా 2 లో

## తప్పుడు ప్రచారం మానాలి

- 'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి, రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు'
- నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన పసంహరించుకోవాలి
- అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు
- నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్




'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు' అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. 'వైసీపీ ప్రచారం చేస్తున్నట్టుగా రూ. 2 వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి. అలా చేయకుంటే వారిపై చట్ట ప్రకారం ముందుకెళ్తా. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు'. అని లోకేష్ వైసీపీ దుష్ప్రచార మూకల్ని హెచ్చరించారు.అటు, ఉపాధ్యాయుల బదిలీలు సోమవారం కల్లా పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 'అందరి ఆమోదంతో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చాం. 'ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్' దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువుతాం. ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని - మిగతా 2 లో

# అన్నదాత సుఖీభవ
## డేట్ ఫిక్స్

- రైతుల అకౌంట్లలో రూ.7000 వేయడానికి డేట్ ఫిక్స్
- అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన
- కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 20వ విడతకు సంబంధించిన నిధులను ఈనెల 20న విడుదల చేసేందుకు సిద్ధం
- అదే రోజున ఏపీ ప్రభుత్వం తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులను (రూ.5వేలు) రైతుల ఖాతాల్లో జమ చేయనుంది




ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుతీరి ఏడాది పూర్తయింది.ఈ సమయంలో ఎన్నికల హామీల అమలుపైన వరుసగా నిర్ణయాలు తీసుకుంటుంది. తల్లికి వందనం పథకంను ప్రభుత్వం అమలు చేసింది అందుకు సంబంధించిన నిధుల విడుదలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రైతులు ఎదురు చూస్తున్న అన్నదాత సుఖీభవ పథకంపై స్పష్టం వచ్చింది.అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈనెల 20వ తేదీనుంచి అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేద రైతు కుటుంబాలకు ఏడాదికి - మిగతా 2 లో

## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్?



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పటాన్‌చెరు పర్యటన

ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ సందర్శన

కుమారుడి అడ్మిషన్ కోసమే వెళ్లినట్లు వార్తలు

పాఠశాల సౌకర్యాలు, వివరాలపై ఆరా తీసిన పవన్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో పర్యటించారు. ఇక్కడ ఉన్న ప్రఖ్యాత ఇక్రిశాట్ క్యాంపస్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ (ఐఎస్‌హెచ్)ను ఆయన సందర్శించడం చర్చనీయాంశంగా మారింది. తన కుమారుడు మార్క్ శంకర్ అడ్మిషన్ నిమిత్తమే పవన్ కల్యాణ్ ఈ - మిగతా 2 లో

## ఎయిర్ ఇండియా ఫ్లైట్ బ్లాక్ బాక్సు లభ్యం

- ప్రమాద కారణాలు తెలిసే అవకాశం!
- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో బ్లాక్ బాక్సు లభ్యం
- బ్లాక్ బాక్సు విశ్లేషణ ప్రారంభించిన విమాన ప్రమాద దర్యాప్తు బృందం
- ప్రమాదం జరిగిన 27 గంటల తరువాత ఓ భవనం పైకప్పు పై బ్లాక్ బాక్స్ గుర్తింపు




గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానానికి సంబంధించిన అత్యంత కీలకమైన బ్లాక్ బాక్సు లభ్యం అయ్యింది. ప్రమాదం జరిగిన 27 గంటల తరువాత ఈ బ్లాక్ బాక్స్‌ను ఓ భవనం పైకప్పు పై గుర్తించినట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) తెలిపింది. విమాన ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది, సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు ఏఏఐబీ వెల్లడించింది.అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తులో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకం. అందుకే ఇది దొరికిన వెంటనే విమాన ప్రమాద దర్యాప్తు బృందం ఈ బ్లాక్ బాక్స్ విశ్లేషణను ప్రారంభించింది.గురువారం - మిగతా 2 లో

## పఠాన్‌కోట్‌లో వాయుసేన హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

ఎమర్జెన్సీగా ల్యాండ్ అయిన వాయుసేన అపాచీ హెలికాప్టర్

సాంకేతిక సమస్య తలెత్తడంతోనే ల్యాండింగ్

హాలెడ్ గ్రామంలోని ఖాళీ ప్రదేశంలో సురక్షితంగా దించిన పైలట్లు




## విమాన ప్రమాదంలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ టెస్ట్

- 72 గంటల తర్వాతే బంధువులకు అప్పగింత
- మృతదేహాలను గుర్తించడం కోసం బాధిత కుటుంబీకుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరణ
- అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి వద్ద మృతుల బంధువులు
- డీఎన్ఏ టెస్ట్ తర్వాతే తెలుస్తుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడి
- ప్రస్తుతం 215 మంది బాధిత కుటుంబాలు తమను సంప్రదించారు



అహ్మదాబాద్‌లో విమానం కూలిన దుర్ఘటనలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందు కోసం సివిల్ ఆసుపత్రిలో మృతుల కుటుం బీకుల నుంచి రక్త నమూనాలను సేకరి స్తున్నామని అహ్మదాబాద్ ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి ధనుంజయ్ ద్వివేది వెల్లడించారు. డీఎన్ఏ ప్రక్రియ పూర్తిచేసిన మృతదేహాలను బంధువులకు అప్పగి స్తున్నామని తెలిపారు.

**ఇప్పటి వరకు గుర్తించింది ఆరుగురినే!**

ఇప్పటివరకూ ఆరుగురి మృతదేహాల ముఖాలను గుర్తించి, వారి కుటుంబాలకు అప్పగించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం 215 మంది బాధిత కుటుంబాలు తమను సంప్రదించారని, వారి నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరిస్తున్నట్లు చిరాగ్ పోలీసు అధికారి గోసాయి వివరించారు. డీఎన్ఏ ప్రక్రియ పూర్తిచేసేందుకు దాదాపు 72 గంటల సమయం పడుతుందని ఆయన స్పష్టం చేశారు. మృతదేహాలను గుర్తించాక, శవపరీక్షలు నిర్వహించిన తర్వాత - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

## పఠాన్‌కోట్‌లో వాయుసేన హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్




భారత వాయుసేనకు చెందిన అత్యాధునిక అపాచీ అటాక్ హెలికాప్టర్ పంజాబ్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. పఠాన్‌కోట్ సమీపంలోని ఒక గ్రామంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. సాంకేతిక సమస్య తలెత్తినట్లు ప్రాథమికంగా తెలియడంతో, పైలట్లు ముందుజాగ్రత్త చర్యగా హెలికాప్టర్‌ను సురక్షితంగా కిందకు దించారు.పఠాన్‌కోట్ వైమానిక స్థావరం నుంచి గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో పైలట్లు అప్రమత్తమై, నంగాల్‌పుర్ పరిధిలోని హాలెడ్ గ్రామంలో ఉన్న ఒక ఖాళీ ప్రదేశంలో హెలికాప్టర్‌ను అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటన కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం కానీ వాటిల్లలేదని, అంతా సురక్షితంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు.సమాచారం అందుకున్న వాయుసేన అధికారులు, సాంకేతిక నిపుణుల బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. హెలికాప్టర్ ఎందుకు అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చిందనే దానిపై భారత వాయుసేన ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.భారత వాయుసేనకు చెందిన హెలికాప్టర్లు అత్యవసరంగా ల్యాండ్ అవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో గుజరాత్‌లోని జామ్‌నగర్ సమీపంలోని చెంగా గ్రామంలో వాతావరణం అనుకూలించకపోవడంతో వాయుసేనకు చెందిన ఒక హెలికాప్టర్‌ను ఇలాగే అత్యవసరంగా దించాల్సి వచ్చింది.అంతకుముందు, గత ఏడాది ఏప్రిల్‌లో లఢఖ్‌లో జరుగుతున్న సైనిక శిక్షణ విన్యాసాల సమయంలో ఇదే రకమైన అపాచీ హెలికాప్టర్ ఒకటి దెబ్బతినడంతో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అలాగే, 2024 మే నెలలో మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో ఒక వాయుసేన హెలికాప్టర్ సాంకేతిక సమస్య కారణంగా పొలాల్లో దిగింది.

## అన్నదాత సుఖీభవ డేట్ ఫిక్స్




రూ.15,000 నేరుగా నగదు మద్దతుగా అందించడానికి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయనుంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో జమ చేయనుంది.కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 20వ విడతకు సంబధించిన నిధులను ఈనెల 20న విడుదల చేసేందుకు సిద్ధమైంది. అదే రోజున ఏపీ ప్రభుత్వం తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులను (రూ.5వేలు) రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. దీంతో మొత్తం రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి.

## కేటీఆర్‌కు నోటీసులు, అందాల పోటీలపై స్పందించిన హరీశ్ రావు



ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, కేటీఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే ఇందుకు నిదర్శనమని శుక్రవారం సామాజిక మాధ్యమం వేదికగా హరీశ్ రావు విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు గురించి కేటీఆర్ నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, ఆయన నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారని హరీశ్ రావు ఆరోపించారు."రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి" అని తన పోస్టులో పేర్కొన్నారు.ఫార్ములా-ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ఠ పెరిగిందని, పెట్టుబడులు కూడా వచ్చాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఇది రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. "2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయాడు. అలాంటిది కేటీఆర్ కృషి చేసి ఫార్ములా వన్ వంటి ప్రతిష్ఠాత్మక రేస్‌ను భారతదేశానికి, అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించారు. అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి" అని హరీశ్ రావు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటగలిపిందని హరీశ్ రావు విమర్శించారు. "అందాల పోటీతో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కేటీఆర్‌కి ఏసీబీ నోటీసులు ఇచ్చారని స్పష్టమవుతున్నది. రేవంత్ రెడ్డీ.. నువ్వు ఎన్ని రకాలుగా వేధించినా నీ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఆపదు" అని హెచ్చరించారు.

## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్?

పాఠశాలకు వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.కాగా, పాఠశాలలో అడ్మిషన్‌కు సంబంధించిన వివరాలను పవన్ అడిగి తెలుసుకున్నారని, అక్కడి సౌకర్యాలను కూడా పరిశీలించారని సమాచారం.ఇటీవల పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లోని పాఠశాలలో అగ్నిప్రమాదం బారినపడిన విషయం తెలిసిందే. ఈ సంఘటన నేపథ్యంలోనే, కుమారుడి చదువుల కోసం హైదరాబాద్‌లోని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఐఎస్‌హెచ్‌ను ఆయన సందర్శించి ఉంటారని భావిస్తున్నారు.

# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి



జారీ చేశారు. అయితే, నెలాఖరులో అమెరికా, యూకే పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున తిరిగి వచ్చిన తరువాత హాజరవుతానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో గతంలోనే కేటీఆర్ సహా అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది.సీఎం రేవంత్?కు కేటీఆర్ సవాల్ : ఏసీబీ నోటీసులపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల16న ఏసీబీ విచారణకు సహకరిస్తానని, బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతానని తెలిపారు. పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నమని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌రెడ్డిను కూడా ఏసీబీ విచారిస్తోందని గుర్తు చేశారు. ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నామని, లై డిటెక్టర్ పరీక్షలకు తాను సిద్ధమని, మీరు సిద్ధమా? అని సవాల్ విసిరారు.జనవరిలో కేటీఆర్?ను విచారించిన ఏసీబీ : కారు రేసింగ్ కేసులో జనవరి 9న మాజీ మంత్రి కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. కేటీఆర్ ఇచ్చిన సమాచారం, ఇతరుల విచారణలో వెలుగు చూసిన అంశాలను క్రోడీకరించి తుది దశ దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగానే కేటీఆర్?ను రెండో సారి విచేరించేందుకు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో 55 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ ఏసీబీ కేసులో ముగ్గురు పేర్లను ఎఫ్ఐఆర్?లో చేర్చింది. ఏ1గా మాజీమంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఏడాది జనవరి 8న సీనియర్ ఐఏఎస్ అర్వింద్ కుమార్, జనవరి 9 మాజీమంత్రి కేటీఆర్, జనవరి 10న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, జనవరి 18న గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్?లను ఏసీబీ అధికారులు విచారణ చేశారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులను, సీఈవోను జూమ్ మీటింగ్ ద్వారా వర్చువల్‌గా అధికారులు విచారణ చేసి సమాచారాన్ని సేకరించారు.ఫైనల్ చర్యలు చేపట్టే దిశగా : రెండోసారి విచారణలో కేటీఆర్?ను ప్రశ్నించే అంశాలపై ఏసీబీ విస్తృత స్థాయి కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెల్లడైన అంశాలు, వివిధ సంస్థలు, అధికారులు చెప్పిన అంశాలను క్రోడీకరించిన కొత్త ప్రశ్నలు రూపొందిస్తున్నారు. ఈ విచారణలో కేటీఆర్ చెప్పే అంశాలు, సమాధానాల ఆధారంగా మొత్తం కేసును ఓ కొలిక్కి తెచ్చేందుకు ఏసీబీ ప్రయత్నిస్తోంది. అందుకు అనుగుణంగానే ఫార్ములా ఈ కార్ రేసు ప్రతిపాదనలు, లండన్ కంపెనీతో సంప్రదింపులు, ఒప్పందాలు, చెల్లింపులకు సంబంధించిన పూర్తి పత్రాలను ఏసీబీ సేకరించింది.గతంలోనే ఈ కేసులో ఫిర్యాదుదారుడైన ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, నిందితుడైన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. తర్వాత కేటీఆర్ చెప్పిన సమాధానాలపై కొందరిని క్రాస్ వెరిఫికేషన్ కూడా చేశారు. అసలు ఫార్ములా-ఈ కార్? రేసు నిర్వహణకు ఎవరు ప్రతిపాదనలు తీసుకువచ్చారు? కారు రేసింగ్ వల్ల ప్రయోజనం ఏంటి? అనే కోణంలో కేటీఆర్ నుంచి గతంలో వివరాలు సేకరించారు. అయితే ఆయన చెప్పిన కొన్ని అంశాలను మిగిలిన వారు తోసిపిచ్చినట్లు సమాచారం. వాటిపైనే ఇప్పుడు ఏసీబీ తుది విచారణ చేపట్టింది. కేసులో విభిన్న కోణాలు, ప్రశ్నలు అన్నింటికీ లాజికల్ కంక్ల్యూజన్ తీసుకొచ్చి ఫైనల్ చర్యలు చేపట్టే దిశగా ఏసీబీ విచారణ సాగుతోంది.

# విమాన ప్రమాదంలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ టెస్ట్



మొదటిపేజీ తరువాయి

కుటుంబాలకు అప్పగిస్తామని ఆయన చెప్పారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. గురువారం అహ్మదాబాద్ సమీపంలోని వైద్య కళాశాల వద్ద విమానం కుప్పకూలిన వెంటనే భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి విమానంలోని ప్రయాణికుల మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. విమానంలోని ప్రయాణికులతో పాటు, ఆసుపత్రిలోని ట్రైనీ వైద్యులు, వారి కుటుంబ సభ్యులు సహా ఇతరులు మరణించారు. ఇంకా చాలా మంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మృతదేహాలను గుర్తించడం కోసం బాధిత కుటుంబీకుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరిస్తున్నారు.

**ఒక్కొక్కరిది ఒక్కో దీనగాథ**

రషీద్ పటేల్ తన మేనల్లుడు కోసం వెతుకుతున్నారు. ఇందుకోసం అతని సోదరి రక్త నమూనాలు ఇచ్చింది. రక్త నివేదిక వచ్చిన తరువాత మృతుడి మృతదేహం ఇస్తామని వైద్యులు తెలిపారు. భరూచ్ ప్రాంతానికి చెందిన ఆ యువకుడి వయస్సు కేవలం 25 ఏళ్లు. పై చదువుల కోసం అతను లండన్ వెళ్తూ, తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని రషీద్ పటేల్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాయెల్ బెన్ నిన్న మధ్యాహ్నం నుంచి తన తల్లి సరళాబెన్, మేనకోడలి కోసం వెతుకుతున్నారు. విమానం కూలిన సమయంలో ఆమె వంట చేస్తూ ఉన్నారు. ఈ సమయంలోనే ఈ విషాధకర ఘటన గురించి పాయెల్‌కు తెలిసింది.ప్రకాశ్ భాయ్ తన అల్లుడి కోసం ఆసుపత్రి వద్ద వేచి ఉన్నారు. నిన్న మధ్యాహ్నం ప్రకాశ్ తన అల్లుడిని విమానాశ్రయంలో దింపి, తరువాత ఇంటికి చేరుకున్నాడు. ఇంటికి రాగానే విమానం కూలిపోయిందనే వార్త వచ్చింది. ఇప్పుడు ఆయన సివిల్ ఆసుపత్రిలో మృతుడి రక్త నమూనాలు ఇచ్చారు. తన అల్లుడు 10 ఏళ్లుగా లండన్‌లో నివసిస్తున్నాడని, నిన్న ఇండియా నుంచి మళ్లీ లండన్ వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడని ప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.నాగ్‌పూర్‌కు చెందిన మనీశ్ కామ్‌దార్ తన కుమార్తె, మనవడు, కుమార్తె అత్తగారి కోసం ఆసుపత్రి వద్ద నిరీక్షిస్తున్నారు. ఆయన ఇమ్మిగ్రేషన్ అధికారులపై అవినీతి ఆరోపణలు చేశారు. నా మనవడు రుద్ర నాగ్‌పూర్‌లో జన్మించాడు. కానీ పాస్‌పోర్ట్‌లో అతను బ్రిటీష్ పౌరుడిగా నమోదు అయి ఉంది. దీనిని ఆసరాగా తీసుకుని ఇమ్మిగ్రేషన్ అధికారులు మా నుంచి 1000 పౌండ్లు లంచం తీసుకున్నారు. ఆ తరువాత వారిని విడిచిపెట్టారు. అయితే ఇమ్మిగ్రేషన్ అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించి, రుద్రను ఆపి ఉంటే, నా మనవడు ఇప్పుడు బతికి ఉండేవాడు అని మనీశ్ కామ్‌దార్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎయిర్ ఇండియా కూలిపోయిన ప్రదేశంలో ఒక కుటుంబం టీ షాపు నడుపుతోంది. ప్రమాద సమయంలో 15 ఏళ్ల బాలుడు ఆకాశ్ అక్కడే ఉన్నాడు. దీనితో అతను మంటల్లో చిక్కుకుని మరణించాడు. అతనిని కాపాడడానికి వెళ్లిన తల్లి కూడా మంటల్లో చిక్కుకుంది. ప్రస్తుతం ఆమె ఐసీయూలో చికిత్స పొందుతోంది.ఈ విధంగా ఎవరిని కదిలించినా, వారి నుంచి ఓ కన్నీటి కథ బయటపడుతోంది. అక్కడ వాతావరణం చాలా భయంకరంగా, విషాధకరంగా ఉంది.

# ఎయిర్ ఇండియా ఫ్లైట్ బ్లాక్ బాక్స్ లభ్యం

మొదటిపేజీ తరువాయి




గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఓ మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కుప్పకూలిపోయింది. దీనితో విమానంలోని ప్రయాణికుల్లో ఒకరు తప్ప అందరూ మరణించారు. మరోవైపు మెడికల్ కాలేజ్?కు చెందిన కొందరు వైద్య విద్యార్థులు సహా ఇతరులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటి వరకు తెలియరాలేదు. విమానంలో ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తేనే, ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు వీలుంటుంది.

బ్లాక్ బాక్స్ అంటే ఏమిటి?

ప్రతి కమర్షియల్ విమానంలో 2 బాక్సులు ఉంటాయి. అందులో ఒకటి విమానం డేటాను రికార్డ్ చేస్తుంది. మరొకటి కాక్‌పిట్ వాయిస్‌ను రికార్డ్? చేస్తుంది. విమానాలకు ఏదైనా ప్రమాదం లేదా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ సహాయం కోసం 'మేడే మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ సందేశాన్ని పంపుతారు. ఈ సందేశంతోపాటు పైలట్ - కోపైలట్‌ల మాటలన్నీ డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డీఎఫ్‌డీఆర్)లో రికార్డ్ అవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే సింపుల్?గా బ్లాక్‌బాక్స్ అని వ్యవహరిస్తారు.

మేడే కాల్ వచ్చాక ఏటీసీ ఏం చేస్తుంది?

అత్యవసరంగా విమాన ఇంజిన్ పనిచేయనప్పుడు, విమానం మంటల్లో చిక్కుకున్న సమయంలో, గాలిలో ఏదైనా పక్షిలాంటిది ఢీకొన్న సమయంలో, హైజాక్ సమయంలో కూడా మేడే కాల్‌ను పైలట్లు ఏటీసీకి పంపుతారు. మేడే మెసేజ్ అందిన వెంటనే ఏటీసీ స్పందిస్తుంది. విమానానికి ఏదో అత్యవసర పరిస్థితి వచ్చిందని అర్థం చేసుకొని ఎయిర్ పోర్టు రన్ వేను క్లియర్ చేస్తుంది. సమీపంలోని అంబులెన్స్ సర్వీసులు, అగ్నిమాపక దళాలను అప్రమత్తం చేస్తుంది.

# జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు !



మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనతో భేటీ అయిన ఆయా జిల్లాల నేతలకు హింట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగా గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ఫోకస్ పెట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు తాము పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల అంశం ప్రస్తావన పెరుగుతుండటంతో ఏ క్షణంలోనేనా నోటిఫికేషన్ రాబోతున్నదనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వ కసరత్తు సైతం స్పీడప్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా, సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది.

## తప్పుడు ప్రచారం మానాలి లేదంటే

మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి. తల్లికి వందనం అర్హులు ఎంత మంది ఉంటే అంత మందికీ లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకాన్ని వర్తింప చేస్తున్నాం. అర్హులు ఇంకా ఉన్నా ఇస్తాం'. అని లోకేష్ తెలిపారు.గత ప్రభుత్వం కంటే రూ.3,405 కోట్లు అదనంగా తల్లికి వందనం నిధులు ఖర్చుచేస్తున్నామని చెప్పిన లోకేష్.. 'ఇప్పటి వరకూ 18.55 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. 9,600 పాఠశాలల్లో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు విధానం పెంచాం. గత ప్రభుత్వంలో కేవలం 1,200 పాఠశాలల్లో మాత్రమే ఈ విధానం అమలై%శీ%ది. సాంకేతిక సమస్యలతో నిధులు జమ కాకపోతే వాట్సాప్ కంప్లెయింట్ ద్వారా దానిని పరిష్కరిస్తాం. 2 శాతం మంది తల్లుల అకౌంట్స్ ఇనాక్టివ్‌లో ఉన్నాయి. వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పిల్లలకు స్కూల్ కిట్ అందచేత చేపట్టాం'. అని లోకేష్ వెల్లడించారు. ప్రభుత్వ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సన్నబియ్యంతో పెడుతున్నామని లోకేష్ ఈ సందర్భంగా తెలియచేశారు.



# సంపాదకీయం

## విద్యాధామాల్లో రెక్కలు తెగుతున్న స్వేచ్ఛ

ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఎఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఎఐ సహాయాన్ని పొందలేమూ? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిఖ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిఖ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిఖ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. 'లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?' కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు 'అశోక'కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిఖ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%-% దేశంలోనే అత్యుత్తమమైనవారు%-% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిఖ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి. ఉత్సుకత, ప్రశ్నించడం, విశాల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, శ్రద్ధ, సృజనాత్మకతతో కూడిన విచారణ స్ఫూర్తిని పెంపొందించాలి. గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజీలియన్ విద్యావేత్త, తత్వవేత్త %ఖ్రుబశ్రీశీ ఖీతీవఱతీవ% అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: 'తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు. పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు ఏర్పరచుకోవచ్చు. అయితే విమర్శనాత్మక ఆలోచనను, పౌర చర్య (సివిక్ యాక్షన్)ను వేరుపరచడం వల్ల లిబరల్ ఆర్ట్స్ విద్య పరమ లక్ష్యమే నిష్ఫలమవుతుంది. ప్రత్యామ్నాయ దృక్కోణాలను

# ఎవరెంత చెడగొట్టాలని చూసినా..!



ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్‌కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పడ్డ అటీటైందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఎం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా! విజ్ఞులైన, జనాల పట్ల పట్టింపున్న కేసీఆర్ లాంటి పాలకులు మిషన్ కాకతీయ లాంటి పథకం ద్వారా తిరిగి వాటికి జీవం పోసి, కాళేశ్వరం వంటి వాటితో అమరత్వం కల్పించి, సామాజిక శాశ్వత సంపదగా స్థిరపరుస్తారు.అంతేకానీ, రేవంత్ సర్కార్‌లా సాంకేతిక లోపాలనో, ఒకటో రెండో నిర్మాణానంతర ప్రమాదాలనో అడ్డం పెట్టుకొని ప్రజల వారసత్వ వనరులను, నిర్మాణాలను శిథిలమయ్యేలా కుట్రలు చేయరు. రేవంత్ సర్కార్ ఎంచుకున్న విధ్వంసక విధానమే స్వల్పకాలంలో హాస్యాస్పద సర్కార్‌గా నవ్వులపాలైపోవడానికి కారణమైంది. చరిత్రలో చాలా ప్రభుత్వాలు పాలనలో విఫలమవుతుంటాయి కానీ, కాంగ్రెస్ గవర్నమెంట్ మాత్రం ఫెయిల్యూర్ గానే కాక, జనం దృష్టిలో జోకర్ గవర్నమెంట్‌గా ముద్రపడిపోయింది. సుదీర్ఘకాలం అమానవీయ ధోరణితో ఏలిన సర్కార్‌లు, తెలంగాణలో అమలుచేసిన విధ్వంసక నమూనా వల్ల ఎంత నెత్తురు పారిందో, ఎన్ని వేలమంది విలువైన జీవితాలను కోల్పోయారో నాయకులు మరిచిపోయినా ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. కొన్నిసార్లు జనాభిప్రాయంలో తొట్రుపాటు దొర్లొచ్చు కానీ బేరీజు వేసుకున్న తర్వాత స్థిరమైన అభిప్రాయానికే వస్తారు. దానివల్లనే మొన్న బూర్గుల భవన్ ముందు హుస్నాబాద్ నుంచి వచ్చిన లక్ష్మీ నారాయణ 'చేతబడి చేసినట్టు చెరువులు పాడుపడ్డ నాడు పడిన కష్టాలు కాంగ్రెస్ సర్కారొల్లకేం ఎరుక? కేసీఆర్ రాకుంటే తెలంగాణ వల్లకాడయ్యేపోయేది' అని మా అందరితో గట్టిగా అరుస్తూ పంచుకున్నాడు. ఆ మాటకొస్తే వానకాలం పంట పనులు ప్రారంభమైన సందర్భంగా పొలాల్లో, అవసరాలల్లో కలుస్తున్న గ్రామాలు కేసీఆర్ పేరు తీయకుండా ఒళ్లు వంచడమే లేదు. అదే సమయంలో హీరో గురించి చర్చిస్తున్న సందర్భంలో విలన్ వికృతాలు కూడా మాటల్లో దొర్లినట్టు రేవంత్ ప్రభుత్వ పనితనంపై కూడా ముచ్చటించుకుంటున్నారు. ఎక్కడ గుమిగూడినా గుడ్డి సర్కార్‌ను దునుమాడుతూనే ఉన్నారు. ఇటీవల సర్కార్ సన్నబియ్యం కోసం క్యూలో నిలబడిన రైతులు మూకుమ్మడిగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఎలా దుమ్మెత్తి పోస్తున్నారో వాళ్ల మధ్యలో ఉండి వినొచ్చిన హాలియా మండల వాసి సైదులు మొన్న ఒక మిత్రుడి పెళ్లిలో వివరిస్తుంటే ఆశ్చర్యం కలిగింది. ఈ హస్తం ప్రభుత్వం ఏ తాయిలాలు పంచినా, విరిగిన ప్రజల మనసులను తిరిగి గెలుచుకోలేదన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎవరికైనా సులభంగానే అర్థమైపోతున్నది. రాష్ట్ర రైతుల అవసరాలను పట్టించుకోకపోగా, కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు దిగుతుండటం కూడా తెలంగాణ పల్లెల్లో ప్రభుత్వంపై వికారాన్ని పెంచుతున్నది. పైగా తుమ్మల వంటి అహంకార, పొంగులేటి వంటి అక్రమార్జిత మంత్రులు కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలపై నిత్యం నోరు పారేసుకోవడం వల్ల కూడా ప్రజల్లో కాంగ్రెస్ సర్కార్‌పై వెగటు పెరగటానికి కారణం అవుతున్నాయి. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. దేశంలో ఇందిరాగాంధీ, అద్వానీ, పీవీ, కరుణానిధి, ఎన్టీఆర్ అంతెందుకు మోదీ, అమిత్ షా ఇలా అనేకమంది నేతలు వివాదాస్పద తీవ్ర ఆరోపణలపై కమిషన్‌ల విచారణకు హాజరయ్యారు. బహుశా తొలిసారి బహుళ ప్రజా ప్రయోజన భారీ చారిత్రక పథకం అమలుపరిచి కేసీఆర్ కమిషన్ విచారణకు హాజరయ్యారు. జస్టిస్ షా కమిషన్ నుంచి రంజిత్ సింగ్ సర్కారియా కమిషన్ వరకు సాగిన విచారణలు లక్ష్యాలు ప్రత్యేకమైనవి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో ఘోష్ కమిషన్ విచారణే సామాజిక, సామూహిక ప్రయోజనానికి, నేరాన్ని ఆపాదించే దిశగా నడుస్తున్నది. ఘోష్ కమిషన్ ఘోస్ట్ గవర్నమెంట్ కనుసన్నల్లోనే ఒకవేళ తుది నివేదిక రూపొందిస్తే, భవిష్యత్ సర్కార్‌లకు ఫ్యాక్షన్ సంస్కారాన్ని అందించిన అన్యాయ ప్రక్రియగా అపఖ్యాతి మూటగట్టుకుంటుంది. ఘోష్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరైన బుధవారం సాయంత్రమే ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెళ్లగక్కిన అక్కసును పరిశీలిస్తే, సర్కార్ విషాచరణ ఎవరికైనా అసహ్యం కలిగించకమానదు. ఈ తతంగాలెన్ని నడిచినా, తెలంగాణ తలరాతను మార్చిన నిర్మాతగా కేసీఆర్ చరిత్రను ఇంకా బలంగా చర్చలో ఉంచగలవే గానీ పలుచన చెయ్యజాలవు.

ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్‌కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పడ్డ అటీటైందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఎం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా!

# మళ్లీ చేయి చాపుడేనా?



ఈయేడు కాలం జర జల్దే జేసేటట్టున్నది. ఆయిటి పూనంగ మల్ల రైతులు పత్తిత్తనాలకు, మక్కిత్తనాలకు దుకాణాలల్లకు ఉరుకాలే. కాలానికి ఎనుకకు పోకుండా ముందుబడి ఇత్తనాలు తేవాలంటే జేబుల గవ్వక్కలు ఉండాలే! కానీ, మల్లొచ్చే పంటకు పెట్టుబడి ఎట్ల తేవాల్నో తెలియక తెలంగాణ రైతన్న తండ్లాడుతుండు. కష్ట సమయంలో రైతు పెట్టుబడిసాయం కోసం ప్రభుత్వం మీద ఆశ పెట్టుకుందామన్న ఆడున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదాయె. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని నాళ్లు, కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు వేసిన్రు. ఆశలు చూపి అందలమెక్కిన రేవంత్‌రెడ్డి పాలనలో రైతన్నలకు దిక్కుమొక్కు లేకుండాపోయింది. గత రెండుసార్లు ఇచ్చామా అంటే ఇచ్చామన్నట్టు రైతు బంధు సాయం చేశారు. ఈసారి మొత్తానికే మంగళం పాడేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల విషపు కోరల్లో చిక్కుకొని ఉరికొయ్యలకు వేలాడిన తెలంగాణ రైతున్నలు ఎందరో. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అప్పులోనికి సరిపోలేదనే ఆవేదనతో పురుగు మందు డబ్బాలకు బలైన రైతుల దుస్థితిని ఉద్యమ నాయకుడు కేసీఆర్ కండ్లారా చూశారు. అందుకే స్వరాష్ట్రాన్ని సాధించాక రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. మొత్తంగా 11 విడతల్లో లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.72,910 కోట్లు జమచేశారు. నాడు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈ పథకంపై అవాకులు, చెవాకులు పేలారు. బడా రైతులకు ఎక్కువగా సాయం అందుతున్నదని విమర్శలు చేసినా.. 90 శాతం (42 లక్షలు) ఉన్న రెండెకరాల్లోపు సన్నకారు రైతులకు జరుగుతున్న మేలు వైపే కేసీఆర్ మొగ్గుచూపారు కేసీఆర్ రైతు బంధు పథకం రైతుల విషయంలో ముమ్మాటికీ గేమ్ ఛేంజరే. రైతు బంధు పథకం అమలు ద్వారా తెలంగాణల రైతులకు అప్పుల బాధలు తప్పాయని అనేక సర్వేలు, నివేదికలు చెప్పినయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచ దేశాల్లో రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన 20 వినూత్న పథకాల్లో మన రైతుబంధు పథకం కూడా ఒకటని ఐక్యరాజ్య సమితి గుర్తించడం గర్వకారణం. పరాయి పాలనలో తెలంగాణ ఎవుసం ఆకలి చావులు, అప్పులు, ఆత్మహత్యలకు నిలయంగా చేసింద్రనే గదా నాడు కేసీఆర్ పోరాడారు. రాష్ట్రాన్ని సాధించి ఎవుసాన్ని బాగుచేసిన్రు. అప్పులు తెచ్చుకునే కాడి నుంచి అప్పులు ఇచ్చే కాడికి రైతన్నలను చేర్చిన్రు. అట్లాంటి మన తెలంగాణ ఎవుసాన్ని మార్పు పేరుతో కాంగ్రెస్ ఏమార్చింది. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని నమ్మబలికి మోసం చేసింది. ఆఖరుకు మాటమార్చి ఇస్తామన్న రూ.12 వేలకు ఎగనామం పెట్టి నయవంచన చేస్తున్నది. గత అర్ధ శతాబ్దానికి పైగా తెలంగాణ వెనుకబాటుకు కారణమైన కాంగ్రెస్ మళ్లా ఇప్పుడు సంక్షోభం వైపునకు నడిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్ర రైతాంగం మళ్లీ అప్పుల మొఖాన చూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షల రైతు కుటుంబాలకు ధీమాగా మారిన పెట్టుబడి సాయాన్ని స్వార్థ రాజకీయాలకు బలిచేయడం సరికాదు. ఈ సీజన్‌లోనైనా అదును దాటకముందే పెట్టుబడిసాయం అందించాలె.

# సంపన్న దేశం- నిరుపేద ప్రజలు

భారత్ ఈ ఏడాది ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న జపాన్‌ను భారత్ దాటేస్తుందని ఓ నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ ఈ సరికే దాటేసిందని గతవారం ఓ ప్రకటన ఇచ్చేశారు. దీనిపై ఆర్థిక నిపుణులలో ఏకాభిప్రాయం లేదన్నది వేరే సంగతి. మోదీ అనుకూల జాతీయ మీడియాకు ఈ శషభిషలు ఏమీ ఉండవు కదా! దేశం ఓ గొప్ప ఆర్థిక మైలురాయి దాటేసిందని, ఏకంగా జపాన్‌నే 'ఓడించిందని' టాంటాం వేస్తున్నది. మోదీ 'విజన్-47' అప్పుడే ప్రభావం చూపుతున్నదని చర్చలతో, విశ్లేషణలతో ఆకాశానికెత్తుతున్నది. ఇదంతా పదకొండేండ్ల బీజేపీ పాలన వల్లే సాధ్యమైందంటూ ఊదరగొడుతున్నది. నాలుగో సంఖ్య చెప్తున్నది ఎంత? దాస్తున్నది ఎంత? సగటు భారతీయునికి దీనివల్ల దక్కేదేమిటి? 'మాది ఇంత గొప్ప ఆర్థిక వ్యవస్థ' అని జబ్బలు చరుచుకోవడం వరకు సరే. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ వంటి అంశాల్లోకి తొంగిచూస్తే కనిపించే వాస్తవాలు వేరేగా ఉన్నాయి. మన తలసరి జీడీపీ 2,500 డాలర్ల కంటే తక్కువగానే ఉన్నది. అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థల్లో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. అదే శిశు మరణాల రేటులో మాత్రం (24.5 శాతం) ఐదు అగ్రస్థాయి దేశాల్లో శిఖరాగ్రంలో ఉన్నాం. ఈ మధ్యకాలంలో మోదీనామిక్స్ అనే పదబంధాన్ని కొందరు ఉపయోగిస్తున్నారు. మోదీ హయాంలో అమలైన ఆర్థిక విధానాల సారాంశంగా వారు దీన్ని ఎంచుకొని ఉండవచ్చు. ఇంతకూ ఆ విధానాల రూపురేఖలు ఏమిటనేది పరిశీలిస్తే నిరాశాజనకమైన దృశ్యమే ఆవిష్కృతమవుతుంది. ప్రపంచ కుబేరుల సంఖ్యలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మరి అంతరాల మాటేమిటి? కుబేరుల సంఖ్యను బట్టి దేశ ప్రజల స్థితిగతులను అంచనా వేయలేం. జీడీపీ తలసరిలో మన ర్యాంకు 144. కొనుగోలు శక్తి అంతరాల్లో 127. మనం ఓడించామని ప్రచారం చేస్తున్న జపాన్‌లో తలసరి జీడీపీని మనం ఇప్పట్లో అందుకునే అవకాశమే లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన సంపద భారీగా కనిపించవచ్చు. కానీ, తలాపిడికెడు అంటే మాత్రం ఎక్కడా నిలవలేం. సంపన్నులు మరింత సంపన్నులవుతుంటే, పేదలు మరింత పేదలవుతున్నారు. భారతదేశంలో దుర్భర పేదరికం దశాబ్ద కాలంలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రకటించడాన్ని కూడా కేంద్రప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నది. కానీ, రోజుకు 3 డాలర్ల కనీస ఆదాయం ఆధారంగా ఈ అంచనా వేస్తారనే సంగతి దాచేస్తున్నారు. డాలర్ రూ.80కి అటిటుగా అనుకున్నా రోజుకు 250 రూపాయలతో గౌరవప్రదమైన జీవితం సాధ్యమేనా అనేది ప్రశ్న. శిఖరాగ్రంలో ఉన్న ఒక శాతం సంపన్నుల దగ్గర 40 శాతానికిపైగా దేశ సంపద మూలుగుతున్నది. 10 శాతం దగ్గర అయితే 77 శాతం సంపద ఉన్నది. అట్టడుగుస్థాయిలోని 50 శాతం జనాభా దగ్గర 11 శాతం సంపద మాత్రమే ఉన్నది. సంపద పంపిణీలో దారుణమైన వ్యత్యాసాలు ఇంకా కొనసాగుతుండటం సంబురాలు చేసుకునే విషయమైతే కాదు.



## ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం

డియంహెచ్ఓ డా.ఈబి.దేవి



అనంతపురం,: యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం అవుతుందని డియంహెచ్ఓ డా.ఈబి.దేవి తెలిపారు. శుక్రవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా అనంతపురం పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో డిపో మేనేజర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డియంహెచ్ఓ మాట్లాడుతూ యోగాసనాలు, మన సంస్కృతి సాంప్రదాయాల గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ హాస్పిటల్ వెళ్లే పని తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి తప్పకుండా హాజరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. దైనందిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు 45 నిమిషాలు యోగా మెడిటేషన్ కు కేటాయించి యోగాసనాలు మెడిటేషన్ చేయడం వలన మిగిలిన టైం రోజంతా సంతోషంగా ప్రశాంతతతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ నాగభూపాల్, లా ఆఫీసర్ చంద్రశేఖర్, ఆయుష్ డాక్టర్స్ డా.రామ్ కుమార్, డాక్టర్ లాల్యనాయక్, డెమో త్యాగరాజ్, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, యోగా గురువులు కృష్ణవేణి, గురురాజారావు, ఆర్టిసి సిబ్బంది, పాల్గొన్నారు.

## కాలనీవాసుల సమస్యలు పరిష్కరించడమే మా బాధ్యత.

ఇందిరమ్మ కాలనీలో ఆర్వో ప్లాంట్ కు భూమి పూజ.

ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశం శ్రమిస్తున్న మంత్రి.

-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని ఇందిరమ్మ కాలనీలో పరిశుద్ధ త్రాగునీటి సరఫరా కోసం రివర్స్ ఆస్మోసిస్ (ఆర్వో) ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం కాలనీలో ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... కాలనీవాసులకు పరిశుద్ధమైన త్రాగునీరు అందించడం మంత్రి ముఖ్య లక్ష్యం. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఆయన అహర్నిశంగా శ్రమిస్తున్నారు. వారి మార్గదర్శకత్వంలో జరుగుతున్న ఈ ఆర్వో ప్లాంట్ నిర్మాణం ద్వారా కాలనీవాసులకు శాశ్వతంగా త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది, అని పేర్కొన్నారు. కాలనీవాసులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ, శుద్ధి నీటి ప్లాంట్ ద్వారా మా ఆరోగ్య భద్రతకు తోడ్పాటు లభిస్తుంది. ఈ గొప్ప పనికి కారకులైన మంత్రి కీ, హరీష్ బాబు కీ మరియు సంస్కృతి స్వచ్ఛంద సంస్థకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, రవీంద్ర రెడ్డి, నాగార్జున, చిలకల సుధాకర్, పూలకుంట్ల మహేష్, నరసింహ యాదవ్, శ్రీ రాములు, అది రెడ్డి, కుళ్లాయప్ప నాగమణి, సరస్వతి, రాములమ్మ స్థానిక కాలనీవాసులు, సేవాసంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు మొదలు పెట్టండి

జలవనరుల శాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

హంద్రీనీవా కాలువ డిస్ట్రిబ్యూటరీలు, పండమేరు బ్రిడ్జి నిర్మించాలన్న సునీత

సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు



విజయవాడ : రాప్తాడు నియోజకవర్గంలో కీలకంగా ఉన్న అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు ప్రారంభించాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రితో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా.. అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు) పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఇందు కోసం పెండింగ్ లో ఉన్న భూసేకరణ మొదలు పెట్టాలని.. గతంలో భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ పరిధిలో 1.10లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం 17కోట్లతో తయారుచేసిన అంచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే పండమేరు వాగుపై రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి 4.90కోట్లు నిధులు మంజూరు చేయాలన్నారు.గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి సాగునీటి చెరువు మరమ్మతుకు నిధులు ఇవ్వాలన్నారు. నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు గురించి చర్చించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని.. వెంటనే అధికారులకు ఇందుకు సంబంధించిన ఆదేశాలిస్తామన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా చర్చించి.. పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు చేపడతామని హామీ ఇచ్చారు

# నేను ఆలమూరులో ఎవరి భూములు ఆక్రమించలేదు

అసత్య ఆరోపణలు చేయొద్దు .

సక్రమంగా అన్ని హక్కులు ఉన్న భూములు మాత్రమే కొన్నా..

కె ఎం షఫీ వుల్లా మరియు మాజీ ఎంపీ కెఎం సైపుల్లాకి సంబంధించిన సక్రమమైన భూములే

మా కళాశాలకు కొనుగోలు చేశా.

ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు

సంబంధించిన భూములు లేవు.

నా ప్రతిష్టకు భంగం కలిగించే వ్యవహరిస్తూ నాపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే చట్టపరంగా ముందుకు వెళ్తా

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



అనంతపురం **జూన్ 13,నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** ఎంతో వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఒక ప్రతిష్టాత్మకమైన అగ్రికల్చర్ కళాశాల మరియు హార్టికల్చర్ కళాశాలను స్థాపించాలనే లక్ష్యంతో గౌరవనీయులు కే యం షఫీవుల్లా మరియు కేఎం సైపుల్లా మాజీ ఎంపీ గారికి సంబంధించిన అన్ని హక్కులు కలిగిన వారి పూర్వీకుల ఆస్తి 204 ఎకరాలు శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా ఆ కళాశాల నిర్మాణానికి ఈ భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. మొదటి దశలో 117 ఎకరాలు డాక్యుమెంట్ నెంబర్ 50 14 /2016 రెండవ దశలో 86.99 ఎకరాలు డాక్యుమెంట్ నెంబర్ 7779/2016 లో శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీపై భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. గౌరవనీయులు కే యం షఫీవుల్లా, కే యం సైపుల్ల నాన్న అరహంతుల్లా మాజీ ఎంపీ కుటుంబానికి చెందినవారు. ఎంతో ఉన్నతమైన కుటుంబం వారిది .నవాబుల కుటుంబం నుంచి వచ్చిన కుటుంబం . పేదల కడుపు కొట్టి ఎవరి భూములు తీసుకోవలసిన అవసరం ఆ కుటుంబానికి గాని నాకు కానీ అవసరం లేదు. మరీ ముఖ్యంగా గౌరవనీయులు కే యం షఫీవుల్లా ,కేఎం సైపుల్ల లాంటి వాళు ఎంతో ఉన్నతమైన కుటుంబానికి చెందిన వారి ఆస్తులు ఒక మంచి కలశాల నిర్మాణానికి ఆలమూరు వద్ద వారి హక్కు కలిగిన 204 ఎకరాల భూమిని మా సంస్థ అయిన శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కి ఆ భూములను రిజిస్ట్రేషన్ చేయించారు.అయితే ఈ భూములు పరిశీలించిన తర్వాత వీటికి కొనకముందే జిల్లా కలెక్టర్ కోన శశిధర్ గారు ,ఆర్డిఓ మధుసూదన్ ,తహసిల్దార్ ,విఆర్ఓ సర్వేయర్ ద్వారా ప్రభుత్వ రికార్డులు పరిశీలించిన తర్వాతనే ఇవి సక్రమైనవే అని రెవెన్యూ యంత్రాంగం ఇచ్చిన ఆదేశాల ప్రకారమే వాటిని ఆ కళాశాల నిర్మాణానికి శ్రీ బాలాజీ సొసైటీ ద్వారా కొనడం జరిగింది. ఈ భూముల్లో ఏ ఇతరులకు సంబంధం లేదు. వారు ఆరోపిస్తున్న వాటిలో ఎస్సీలకు కానీ ఎస్టీలకు కానీ బీసీలకు సంబంధించిన భూములు లేవని అలాంటి భూములు ఆక్రమించుకోవాల్సిన అవసరము కూడా నాకు లేదు.ఎస్సీల భూములు ఆక్రమించానని ఆరోపణ చేశారు. నేను ఎస్సీ ఎస్టీ బీసీలకు సహాయం చేసే వ్యక్తినే కానీ వారి భూములు తీసుకోవాల్సిన అవసరం నాకు లేదు. నా సొంత గ్రామమైన పల్లెవాండ్లపల్లిలో నా స్వంతమైన 5 ఎకరాల భూమిని ఎస్సీల ఇళ్ల స్థలాలకు కోసం ఉచితంగా దానం చేయడం జరిగింది. ఇలా ఎస్సీల ,ఎస్టీ ,బీసీ భూమిని ఆక్రమించుకోవాల్సిన అవసరము నా జీవిత చరిత్రలో లేదు.జూన్ 12న ఆలమూరు చెందిన ఇద్దరు ముగ్గురు వ్యక్తులు అనంతపురం ప్రెస్ క్లబ్ బుక్ వచ్చి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మా భూములు ఆక్రమించారని నాపైన ,నా కళాశాల పైన నా భూములపైన చాలా సార్లు పదేపదే ఆరోపణ చేస్తూ వస్తున్నారు.కాబట్టి వాటిలో నిజం ఎంత తెలియజేయాల్సిన బాధ్యత నా పైన ఉంది.ఈ ఆరోపణ చేస్తున్న వారిలో మాకు 1976 లో ల్యాండ్ సీలింగ్ లో పట్టాలు ఇచ్చారని చెబుతున్నారు. అయితే నేను ఈ భూమి కొనుగోలు చేయక ముందు గతంలో జరిగిన విషయాలు ఒకసారి క్షుణ్ణంగా పరిశీలిస్తే..ఏలూరు వెంకన్న అనే వ్యక్తి ఏమాత్రం సంబంధం లేని భూములను ల్యాండ్ సీలింగ్ కింద చూపించారు. ఈ ల్యాండ్ సీలింగ్ కింద ఇచ్చిన వాటికి పట్టాలిపించారు. వీటిపై గౌరవనీయులు కేఎం షఫీవుల్లా మరియు కేఎం సైపుల్లా మాజీ ఎంపీ ల్యాండ్ రిఫార్మ్స్ అథారిటీ ట్రిబ్యునల్ కోర్టుకు వెళ్ళడం జరిగింది. అయితే ఏలూరు వెంకన్న సరెండర్ చేసిన భూములు కే యం షఫీ వుల్లా మరియు కేఎం సైపుల్లాకు భూమిపై హక్కులు కలిగి ఉన్నాయని, మరి ఇతరులెవరికి ఆ భూములు చెల్లవని, ఆ పట్టాలు కూడా రద్దు చేస్తూ 24 /5/ 1988 ల్యాండ్ రిఫార్మ్స్ అథారిటీ ట్రిబనల్ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత వేలూరి వెంగన్న తదుపరి హైకోర్టుకు వెళ్లినప్పటికీ అక్కడ కూడా ఇవి చెల్లవని తీర్పు ఇవ్వడం జరిగింది.తదుపరి వ్యక్తులు స్థానిక అనంతపురం అప్పటి ఆర్డీవో మధుసూదన్ గారికి కూడా అప్పీలు చేసుకోవడం జరిగింది.ఆర్డీఓ మధుసూదన్ గారు 19/12 22 న డి ఐ ఎస్ నెంబర్ డి 2బి బి1004/2022 వీటిపై విచారం చేసి శ్రీబాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కళాశాల కొన్న భూములు సక్రమమైనవే అని నిర్ధారించడం జరిగింది. ఈ కళాశాల ఆధీనంలో ఉన్న భూముల్లో ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు సంబంధించిన భూములు లేవని నివేదికలు కూడా ఆర్డీఓ ఇవ్వడం జరిగింది.ఆ తర్వాత ఓ నాయకుడు సాక్షిలో వచ్చిన కథనం ఆధారంగా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో వీటిపై విచారణ చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా రెవెన్యూ అధికారులను కోరడం జరిగింది. స్థానిక తహసిల్దార్ ఈ భూములపై విచారణ చేసి 22/12/2020 న ఈ భూములు కేం షఫీ ఉల్లా మరియు సైపుల్ల వారి హక్కు కలిగిన భూమిని శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కొనుగోలు చేసిన భూమి సక్రమైనదే అని ఇతరుల భూమి లేదని అప్పటి తాహసిల్దార్ కూడా ఈ విచారణ లో నివేదికలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా అప్పటి జిల్లా కలెక్టర్ గారు ఈ భూములు ప్రభుత్వ అసైన్డ్ భూమి కాదు ఏ ఇతర వ్యక్తులకు సంబంధించింది కాదనీ శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కేం షఫీ వుల్లా, సైపుల్లా నుంచి కొనుగోలు చేసిన భూమి అని కలెక్టర్ స్పష్టంగా నివేదిక ఇవ్వడం జరిగింది. జిల్లా రెవెన్యూ యంత్రాంగం ద్వారా అన్ని సక్రమమని నివేదికలు ఇచ్చినప్పటికీ కూడా పదేపదే మాజీ పల్లె రఘునాథ్ రెడ్డి పైన శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీపైన కొందరు లేనిపోని ఆరోపణలు చేయడం మంచిది కాదని సూచిస్తున్నాను.

### మాపై అక్రమ కేసులు పెట్టారని వారు చేసిన ఆరోపణలు నిజం కాదు.

శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా నడుస్తున్న కళాశాలలో ఇతరులకు సంబంధించిన ఎవరి భూమి లేదని న్యాయస్థానాలు ,జిల్లా రెవెన్యూ అధికారులు స్పష్టంగా తగిన ఉత్తర్వులు నివేదికలు ఇచ్చినప్పటికీ ఇంకా పదేపదే తమకు పట్టాలు ఇచ్చారని కళాశాల భూముల్లోకి అక్రమంగా ఎంతో దౌర్జన్యంగా చొరబడి కళాశాలకు సంబంధించిన ప్రహరీ ఫెన్సింగ్ వాటికి సంబంధించిన 328 స్తంభాలు, 1,80,000 విలువచేసే ఆస్తిని నష్టపరచడం జరిగింది. అంతేకాకుండా కళాశాల సిబ్బందిపై కూడా వారు దౌర్జన్యంగా దాడి చేయడం జరిగింది. ఈ విషయంపై అప్పటి అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు కోర్టులో వారు కోర్టుకు వెళ్ళడం జరిగింది.అంతే తప్ప ఈ భూములపై కాదు. ఇవి జరిగిన వాస్తవ విషయాలు .ఈ కొందరు వ్యక్తులు లేనిపోని వ్యక్తుల మాటలు నమ్మి వారి ప్రోద్భలంతో నాపై అనవసర ఆరోపణలు చేస్తూ వీటిని అంటగట్టి కొందరి అమాయకులను బలి చేస్తున్నారు. వీరి వెనుక ఉన్న వ్యక్తులకు ఒకటే చెబుతున్నా.

### పల్లె రఘునాథ్ రెడ్డి అనే వ్యక్తి కాదు ఒక వ్యవస్థ .

లక్షలాదిమంది విద్యార్థులకు చదువు చెప్పిన వ్యక్తిని. నీతి నిజాయితీతో సమాజంలో ఒక గౌరవమైన స్థానంలో ముందుకు పోతున్నాను. నీతి తప్పి బతకాల్సిన అవసరం లేదు. నేను కళాశాలల కోసం కొన్న భూములు ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల ప్రకారం అన్నీ లీగల్ గా చూసుకున్న తర్వాతనే సక్రమమైన భూములు అని నిర్ధారించుకున్న తర్వాతనే కొనుగోలు చేశాను తప్పితే ఎవరి భూములు ఆక్రమించాల్సిన అవసరం లేదు. ఎవరికైనా ఇంకా అనుమానం ఉంటే నా కళాశాల భూములు ఎవరైనా పరిశీలించుకోవచ్చు .అన్ని రికార్డులు సక్రమంగానే నా వద్ద ఉన్నాయి. పేదల భూములు ఆక్రమించుకోవాల్సిన గత్యంతరం నాకు ఎప్పుడు పట్టలేదు. కేవలం నా ప్రతిష్టకు భంగం కలిగే విధంగా పదేపదే లేనిపోని ఆధారాలు లేని విషయాలను కొన్ని మీడియా ద్వారా సోషియల్ మీడియాలో కొందరితో చెప్పించడం పనికిమాలిన చర్య. ఇకపై నా వ్యక్తిగత ప్రతిష్టకు మరియు నా కళాశాలల ప్రతిష్టకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తే అలాంటి వ్యక్తులపై చట్ట ప్రకారం మరియు న్యాయస్థానాల ద్వారా చర్యలు తీసుకునేందుకు వెనకాడనని ఎవర్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.పల్లె రఘునాథ్ రెడ్డి అనే వ్యక్తి ఎలాంటి వ్యక్తో సమాజానికి ,రాష్ట్ర ప్రజలకు ,పుట్టపర్తి నియోజవర్గ ప్రజలకు బాగా తెలుసు అన్నారు. ముఖ్యంగా కొందరికి సూటిగా చెప్తున్నా .నా మంచి తనం చేతకాని తనంగా భావించవద్దు.అదే పనిగా నా ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా కొంతమంది ప్రోత్బలంతో వెనక ఉండి కుల సంఘాలను అడ్డంపెట్టుకుని కరపత్రాల ద్వారా సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తే సహించే ప్రసక్తే లేదు . అలాంటి వారిని ఉపేక్షించను. ఎవరిని కూడా వదిలిపెట్టను. చట్టపరంగా చర్యలు తీసుకుంటా. సివిల్ యాక్ట్ ప్రకారం వారిపై అన్ని విధాలుగా ముందుకు వెళ్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మీడియా ద్వారా వెల్లడించారు.

# ఉద్యోగాల జాతర...

అనంతపురంలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

యువతీ యువకులతో కిక్కిరిసిన ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం

5వేల ఉద్యోగాలకు రిజిస్ట్రేషన్, 3500మంది హాజరు,

1450మందికి ఉద్యోగాలు

నియామక పత్రాలతో సంబరంగా యువత

ప్రభుత్వానికి, ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు

ఇక నుంచి ప్రతి 3నెలలకు ఒకసారి జాబ్ మేళా

20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి




అనంతపురం **జూన్ 13,నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉద్యోగాల జాతర కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి సారథ్యంలో స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం కిక్కిరిసిపోయి కనిపించింది. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. మొత్తం 5వేల ఉద్యోగాలకు యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 3500మంది జాబ్ మేళాలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కేవలం అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచే కాకుండా ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 60 కంపెనీలు ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చాయి. ఉదయం నుంచి సాయంత్రం ఇంటర్వ్యూల ప్రక్రియ వేగంగా సాగింది. మొత్తం 1450మందికి ఉద్యోగాలు వచ్చాయి. జాబ్ మేళా అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రతి ఒక్క అభ్యర్థి భోజన సౌకర్యం కల్పించారు. అలాగే కంపెనీ ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలతో పాటు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని.. 1998లో నేను రెండున్నర వేల వేతనంలో ఉద్యోగంలో చేరానని.. ఇప్పుడు 1500మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఇంత సాధించానన్నారు. విధి నిర్వహణంలో రాత్రి 1గంట వరకు మేల్కొన్న తెల్లవారుజామున 4.45కి లేచి తన కార్యకలాపాలు ప్రారంభిస్తానన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని నివారిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నానన్నారు. అందుకే ఈ ఏడాది కాలంలోనే 7లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 7 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఐటీ, ఫార్మా, మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 20లక్షల ఉద్యోగాల కల్పిస్తామన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆటోమొబైల్, సోలార్ ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఇంటింటికీ ఒక సాఫ్ట్ వేర్ ఉండేలా చేశారని.. ఇప్పుడు ఇంటింటికీ ఒక ఎంటర్ ప్రెన్యూర్ కావాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. జిల్లాలో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్నారని అందుకే సుమారు 60కంపెనీలతో ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీడీఎం సూర్యనారాయణ, ప్రతాపరెడ్డి, నారాయణస్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, డి ఆర్ డి ఏ పి డి శైలజ, కమిషనర్ బాలస్వామి, కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### వాయిస్ లు

లక్ష్మీ( రెడ్డీస్ ల్యాబ్ ప్రతినిధి) - మేము చాలా చోట్ల జాబ్ మేళాలకు హాజరవుతుంటాం. కానీ ఈ స్థాయిలో జాబ్ మేళా ఎక్కడా నిర్వహించలేదు. ఇక్కడికి వచ్చిన యువతతో పాటు తమకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించారు. ఇలాంటి ఏర్పాట్లు ఉంటే మేము ఎప్పుడైనా జాబ్ మేళాలో పాల్గొనేందుకు ముందుకొస్తాం. ఇంతటి చక్కటి ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు కృతజ్ఞతలు వరలక్ష్మి(ఉద్యోగం వచ్చిన చంద్రహసిని తల్లి) మా కుమార్తెకు ఉద్యోగం రావాలని చాలా కోరుకున్నాను. ఇక్కడికి వచ్చిన తర్వాత ఎలా ఉంటుందో అనుకున్నాను. కానీ చక్కటి ఏర్పాట్లు చేయడమే కాకుండా చాలా కంపెనీలు వచ్చాయి. మా కుమార్తెకు ఉద్యోగం కూడా వచ్చింది. ఇంత మందికి భోజనం పెట్టి.. జాబ్ మేళా నిర్వహించడం మామూలు విషయం కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు పవన్ కుమార్ (నార్పల మండలం) నేను నార్పల మండలం నుంచి వచ్చాను. గతంలో చాలా చోట్ల ఉద్యోగాల కోసం ప్రయత్నించాను కానీ రాలేదు. ఇక్కడ మంచి కంపెనీలు వచ్చాయి. తొలి ఇంటర్వ్యూలోనే ఉద్యోగం వచ్చింది. బెంగళూరులో ఉద్యోగం అని చెప్పారు. చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు రవిచంద్ర- (కళ్యాణదుర్గం) నేను కళ్యాణదుర్గం మండలం నుంచి వచ్చాను. ఇక్కడ ఆల్ట్రస్ట్ కంపెనీలో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూలో పాల్గొన్నాను. నాకు ఉద్యోగం వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. కరవు ప్రాంతంలో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ఎంతో మంది యువతకు ఉపయోగపడే విధంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు.చంద్రహాసిని- నేను గతంలో ఉద్యోగాల కోసం చెన్నై, బెంగళూరుకు వెళ్లాను. కానీ ఉద్యోగం రాలేదు. డబ్బు కూడా బాగా ఖర్చైంది. మా క్వాలిఫికేషన్ తగిన విధంగా రెడ్డీస్ ల్యాబ్ లో ఉద్యోగం వచ్చింది. ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు.రేఖ- నేను డిగ్రీ పూర్తి చేశాను. గత కొన్ని రోజులు ఉద్యోగం ప్రయత్నిస్తున్నాను. ఆర్ట్స్ కళాశాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జాబ్ మేళా ఉందని పేపర్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్నాను. ఇక్కడికి వచ్చాక మంచి కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఎమ్మెల్యే దగ్గుపాటికి మా ప్రత్యేక కృతజ్ఞతలు. ఇలాంటి మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి మా లాంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నాను.

## వర్షాకాలంలో బొప్పాయి పండ్లను తప్పనిసరిగా తినాల్సిందే..

బొప్పాయి పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ బొప్పాయి పండ్లను మనం వర్షాకాలంలో ఎక్కువగా తినాల్సి ఉంటుంది. బొప్పాయి పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. వర్షాకాలంలో ఈ పండ్లను తినాలా, వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. కానీ ఈ పండ్లను ఈ సీజన్లోనే కచ్చితంగా తినాలని వైద్యులు సూచిస్తున్నారు. బొప్పాయి పండ్లలో అనేక ఎంజైమ్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. బొప్పాయి పండ్లలో పపైన్, కైమో పపైన్ అనే ఎంజైమ్లు ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే ప్రోటీన్లు, కొవ్వులను జీర్ణం చేయడంలో ఇవి సహాయం చేస్తాయి. వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. కానీ బొప్పాయి పండ్లను తింటే జీర్ణ వ్యవస్థను యాక్టివ్గా ఉండేలా చేయవచ్చు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి. వర్షాకాలంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ బొప్పాయి పండును తింటే ఫుడ్ పాయిజనింగ్ను నివారిస్తుంది. ఇందుకు కారణం అయ్యే బ్యాక్టీరియా, ఇతర క్రిములను ఈ పొట్టలో ఉండే నులి పురుగులు సైతం నశిస్తాయి. మలబద్ధకం ఉన్నవారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. విరేచనం సాఫీగా అవుతుంది. పేగుల్లో ఉండే మలం పూర్తిగా బయటకు వస్తుంది. బొప్పాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ తదితర యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ పండులో అధికంగా ఉంటాయి. ఇవి వర్షాకాలంలో సహజంగానే మనకు వచ్చే ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఈ సీజన్లో వచ్చే ఫ్లూ, దగ్గు, జలుబు వంటి ఇన్ఫెక్షన్లను తగ్గేలా చేస్తాయి. ఈ పండులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక ఈ సీజన్లో బొప్పాయి పండ్లను విడిచిపెట్టకుండా తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

### నొప్పులు, వాపులకు..

## పండ్లను తింటే విరేచనాలు తగ్గుతాయి.

బొప్పాయి పండ్లను తినడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి బొప్పాయి పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. బొప్పాయి పండ్లలో ఉండే విటమిన్లు ఎ, సి, ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. వర్షాకాలం కారణంగా గాలిలో తేమ అధికంగా ఉంటుంది. దీంతో చర్మం డల్గా మారుతుంది. కొందరికి దురదలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుండాలి. లేదా వీటిని గుజ్జుగా చేసి ఫేస్ ప్యాక్లా కూడా ఉపయోగించవచ్చు. బొప్పాయి పండు ఫేస్ ప్యాక్ను వాడితే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. మొటిమలు, మచ్చలు సైతం పోతాయి. బరువు తగ్గేందుకు..

వర్షాకాలంలో తలెత్తే విరేచనాల సమస్య వంటి వాటి కారణంగా కొందరికి శరీరంలో ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే ఎంజైమ్లు జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో సహాయం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే డైట్లో ఉన్నవారు బొప్పాయి పండ్లను

## ఉచిత గుండె వైద్య శిబిరమునకు విశేష స్పందన..

# ఏఐఎస్బి నిడిమామిడి విష్ణు నారాయణ.




ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండల పరిధిలోని దర్శనిమల గ్రామంలోని పంచాయతీ కార్యాలయం (ప్రభుత్వ పాఠశాల ఎదురుగా) నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరమునకు విశేష స్పందన రావడం పట్ల ఏఐఎస్బి నాయకుడు నిడిమామిడి విష్ణు నారాయణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం కొరకే ఇటువంటి శిబిరాలు పలుసార్లు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో దర్శనమల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ కూడా 85 మంది పాల్గొని వైద్య చికిత్సలను అందుకున్నారని తెలిపారు. అనంతపురంలోని కిమ్స్ సవేరా హాస్పిటల్ వైద్యులు రోగులకు వైద్య చికిత్సలను అందించి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఈ శిబిరంలో జి ఆర్ పి ఎస్, బిపి, ఈసీజీ, 2డి ఎకో తదితర వాటికి ఉచితంగా పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో గుండెనొప్పి, చాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలగడం, చాతి బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలకు వైద్యులు చక్కటి వైద్య చికిత్సలను అందిస్తూ తగిన ఆరోగ్య నియమాలు కూడా తెలపడం జరిగిందన్నారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరం వల్ల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవడం ఎంతో సంతృప్తిని ఇస్తోందని ఈ శిబిరంలో గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో ఆర్వో ప్లాంట్ కు భూమి పూజ చేసిన నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని ఇందిరమ్మ కాలనీలో పరిశుద్ధ త్రాగునీటి సరఫరా కోసం రివర్స్ ఆస్మోసిస్ (ఆర్వో) ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో ఘనంగా భూమిపూజ కార్యక్రమానికి ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ కాలనీవాసులకు పరిశుద్ధమైన త్రాగునీరు అందించడం మంత్రి ముఖ్య లక్ష్యం అని, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఆయన అహర్నిశంగా శ్రమిస్తున్నారు అని తెలిపారు. మంత్రి మార్గదర్శకత్వంలో జరుగుతున్న ఈ ఆర్వో ప్లాంట్ నిర్మాణం ద్వారా కాలనీవాసులకు శాశ్వతంగా త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది అని పేర్కొన్నారు. కాలనీవాసులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ, శుద్ధి నీటి ప్లాంట్ ద్వారా మా ఆరోగ్య భద్రతకు తోడ్పాటు లభిస్తుంది అని, ఈ గొప్ప పనికి కారకులైన మంత్రి కు, హరీష్ బాబు కీ, సంస్కృతి స్వచ్ఛంద సంస్థకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దోలా రాజారెడ్డి, రవీంద్ర రెడ్డి, నాగార్జున, చిలకల సుధాకర్, పూలకుంట్ల మహేష్, నరసింహ యాదవ్, శ్రీ రాములు, అది రెడ్డి, కుళ్లాయప్ప నాగమణి, సరస్వతి, రాములమ్మ స్థానిక కాలనీవాసులు, సేవాసంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి లోని మిట్టమీద పల్లి లో జరిగిన సంఘటన చాలా బాధాకరం ఈ ఘటనకు కారకులైన తారకరత్నను కఠినంగా శిక్షించాలి: వడ్డెర సంఘం అధ్యక్షులు దేరంగుల అంజి



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని వడ్డెర సంఘం కార్యాలయం నందు వడ్డెర సంఘం ధర్మవరం అధ్యక్షులు దేరంగుల అంజి మీడియా సమావేశం నిర్వహించారు అనంతరం దేరంగుల అంజి మాట్లాడుతూ నిన్నటి రోజున అన్నమయ్య జిల్లా రాయచోటి లోని మిట్టమీద పల్లి లో జరిగిన సంఘటన చాలా బాధాకరం రాయచోటి చెందిన తారకరత్న అనే యువకుడి వేధింపులకు 15 ఏళ్ల మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకుంది. మంత్రి అనుచరుడు సంజీవరెడ్డి వర్గంగా గుర్తింపు ఉన్న తారకరత్న ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధిస్తూ వచ్చాడు ఇంట్లో చెబితే బాలిక తండ్రిని చంపేస్తానంటూ బెదిరించాడు. అయినా ఆ బాలిక తండ్రికి చెప్పడంతో బాలిక ఫోటోలు సోషల్ మీడియాలో పెడుతానంటూ తారకరత్న బెదిరించాడు. దీంతో భయాందోళనకు గురైన బాలిక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మా వడ్డెర మైనర్ బాలిక పైన వేధింపులకు గురి చేసి ఆత్మహత్య చేసుకునే విధంగా వేధించినటువంటి తారకరత్న అనే అబ్బాయిని కఠినంగా శిక్షించి ఆ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని కోరుచున్నాను ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఇలా వేదించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షులు దేరంగుల అంజి, గౌరవ అధ్యక్షులు దేరంగుల నారాయణస్వామి, ఉపాధ్యక్షులు వల్లెపు అనిల్ కుమార్, యువత ప్రధాన కార్యదర్శిలు మల్లెల నారాయణస్వామి, రేపాటి శ్రీరాములు, కంచపు సుధాకర్, దేరంగుల సూర్యనారాయణ, మల్లెల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం వేడుకలకు రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఎంపిక చేసిన : రెడ్ క్రాస్ సొసైటీ



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం చెందిన రక్త బంధం ట్రస్టు రజిని ట్రస్టు సభ్యులు కి సమాజ సేవ కోసం ఉమ్మడి జిల్లాలో అధికంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు అనంతపూర్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, పర్యవేక్షణలో వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం జూన్ 14న అనంతపూర్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ 2024 సంవత్సరం నుంచి 2025 సంవత్సరం వరకు దాదాపు జిల్లాలో వివిధ బ్లడ్ బ్యాంకులకు దాదాపు 13 మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది దాదాపు 600 యూనిట్ పైనే ఈ యొక్క రక్తాన్ని సేకరించి వివిధ బ్లడ్ బ్యాంకులకు అందించడం జరిగింది ముఖ్యంగా డయాలసిస్ బాధ్యతల కోసం మరియు తలసేమియా చిన్నారుల కోసం ఈ యొక్క కార్యక్రమం చేయడం జరుగుతుంది నిస్వార్థమైన సేవలు గుర్తించి రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు సభ్యులు 16 వార్డు కౌన్సిలర్ కేతా లోకేష్,కన్నా వెంకటేష్, చిప్పల చంద్రశేఖర్,తరిమెల భాగ్యలక్ష్మి, శ్రీ వాసవి రక్తనిధి ఆర్యవైశ్య యువజన సంఘం అనుబంధ సంస్థ కొత్తూరు జూటూరు మహేష్ బాబు కన్వీనర్ ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినందుకు ధన్యవాదములు తెలియజేస్తు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు

## విద్యార్థుల తల్లిదండ్రులలో

# ఆనందం ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



నంద్యాల జిల్లా డోన్ : కూటమిపాలన ఏడాది సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా చెప్పిన ప్రకారం విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలలో జమ కావడంతో ఆనందం వ్యక్తం చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నెం సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు కూటమి ఏడాది పాలన అయిన సందర్భంగా తల్లులకు కానుక గా తల్లికి వందనం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు అన్నారు. 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయని, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలు చేశామన్నారు. 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు, తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు జమ చేశామన్నారు, 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేశామని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసింది కూటమి ప్రభుత్వం అని అన్నారు. అహ్మదాబాద్ - లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఈ దుర్ఘటన పై సంతాపం ప్రకటిస్తూ, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. క్షతగాత్రులు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు.

## మానవ దైనందిన జీవితంలో

# యోగ నిరంతర ప్రక్రియ కావాలి

### డోన్ ఆర్డిఓ నరసింహులు



కొలిమిగుండ్ల/ నంద్యాల, : ప్రతి మనిషి జీవితంలో యోగ నిరంతర ప్రక్రియ కావాలని డోన్ రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహులు పేర్కొన్నారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని బెలూం గుహల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దాదాపు 1850 మందితో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోదరతో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ ఆర్డిఓ నరసింహులు మాట్లాడుతూ ప్రతి మానవుని దైనందిన జీవితంలో యోగా ప్రక్రియ నిరంతర సాధన కావాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పుణ్యక్షేత్రాలలో నిర్వహించి భక్తులను, యాత్రికులను మమేకం చేసి యోగా కార్యక్రమంలో ఆరోగ్యాన్ని అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రధానోద్దేశంతోనే జిల్లాలోని శ్రీశైలం, మహానంది తదితర పర్యాటక ప్రాంతాలలో యోగ విన్యాసాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు ఈ క్రమంలోనే భాగంగా బెలూం గుహల ఆవరణలో దాదాపు 1850 మందితో యోగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.



ప్రపంచంలో రెండో అతిపెద్ద, దేశంలో పొడవైన గుహలుగా ప్రసిద్ధి చెందిన బెలూం గుహల ఆవరణలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. బెలూం గుహలకు భౌగోళిక వారసత్వ ప్రదేశంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాచే గుర్తింపు దక్కడం విశేషమని ఆర్డిఓ పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 8 లక్షల మంది యోగాంధ్ర అప్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆర్డీవో కృతజ్ఞతలు తెలిపారు.




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. ఇలాంటి యోగా కార్యక్రమాలు ప్రతి వ్యక్తి నిత్యం ఆచరించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డిఎంహెచ్ఓ ఈ సందర్భంగా కోరారు. జిల్లా ఆయుష్ శాఖ యోగ ట్రైనర్లు ప్రోటోకాల్ ప్రకారం యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వజ్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్ట్రాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు.

## విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యం ఆలం వెంకట నరసా నాయుడు విద్యా సామగ్రి పంపిణీ:-

### రాజకీయ చిహ్నాలు లేని విద్యా కిట్లు విద్యార్థి మిత్ర పథకంలో పంపిణీ.!



శింగనమల,: నార్పల మండలం బొందలవాడ ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా విద్యార్థులకు యూనిఫాములు, పుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ తదితర విద్యా సామగ్రిని వైస్ సర్పంచ్ ఆలం వెంకట నరసా నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"విద్యా కిట్లపై ఏ పార్టీ చిహ్నాలు లేకుండా కేవలం ప్రభుత్వ పథకంగానే పంపిణీ చేయాలని టీడీపీ ప్రభుత్వం నిర్ణయించిందని" తెలిపారు. అంతేగాక,ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ సంవత్సరం పాఠ్యపుస్తకాలు అందజేయడం సంతోషకరమన్నారు. గత ప్రభుత్వంలా వ్యక్తిగత పేరు పెట్టకుండా,గొప్ప మహానుభావుల పేర్లతో పథకాలు అమలు చేయడం గర్వకారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులపై వివక్ష మానవ హక్కుల ఉల్లంఘనే



శ్రీకాకుళం: వృద్ధుల హక్కులు, సంక్షేమం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమీపంలోని శాంతా అనురాగ కళ్యాణ నిలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు గౌరవ ఎం. శ్రీధర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భవిష్యత్తుకు బాటలు వేసిన వృద్ధులను కుటుంబ సభ్యులు నిర్లక్ష్యం చేస్తూ అనాథాశ్రమాలలో వదిలేస్తుండటం దురదృష్టకరం. ఇది మానవ హక్కుల ఉల్లంఘనే" అని పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు చట్టాలు, పథకాల గురించి వివరించారు. తమ జీవితాంతం వారు కుటుంబానికి చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారిని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. వృద్ధులకు ఏదైనా వేధింపులు ఎదురైతే, సంబంధిత న్యాయ సేవాధికార సంస్థను వెంటనే సంప్రదించాలని సూచించారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లు, ఫలాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టి. శివప్రసాద్, పి. దామోదర్, జి. ఇందిరా ప్రసాద్, ఆశ్రమ ఇంచార్జ్ పి. సాయి సుదర్శన్ పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు

# టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు:-

### టీడీపీతోనే మహిళల అభివృద్ధి సాధ్యమన్న నరసానాయుడు.!



అనంతపురం జిల్లా,: అనంతపురం జిల్లా టీడీపీ కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు వేసిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరిపారు. కేక్ కట్ చేస్తూ కార్యకర్తలు హర్షాతిరేకాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసానాయుడు మాట్లాడుతూ,సీఎం చంద్రబాబు హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం వికాస పథంలో ముందుకు సాగుతోందన్నారు. మహిళల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆది నారాయణ,రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ,మాజీ గ్రంథాలయ సంస్థ చెర్మన్ గౌస్ మొద్దీన్,మాజీ మేయర్ స్వరూప, గాండ్ల సాధికార సమితి అధ్యక్షురాలు విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన గుంటుపల్లి హరిబాబు



నంద్యాల : నంద్యాల టెక్కే మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు బాధ్యతలు స్వీకరించారు .. అనంతరం కార్యాలయ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు . రైతులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తానన్నారు . ఈ బాధ్యత తీసుకున్న అనంతరం మరింత బాధ్యత నాపై పెరిగిందని రైతులకు కచ్చితంగా అండగా ఉంటామన్నారు . అలాగే నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారికి , మంత్రులు నారా లోకేష్ గారికి , ఎన్ఎండి ఫరూక్ గారికి మరియు టీడీపీ నాయకులకు , అధికారులకు , శ్రేయోభిలాషులకు అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు.

## ఉద్యాన శాఖ కార్యాలయం ఏర్పాటు చేయండి

# డిమాండ్ చేసిన రైతుసంఘం




శింగనమల,: శింగనమల నియోజకవర్గ కేంద్రములో ఉద్యాన శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా రైతుసంఘం అధ్యక్షులు డి. చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. శింగనమల సీపీఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ %-% ఈ నియోజక వర్గం వ్యాప్తంగా అరటి,చీని, నిమ్మ,జామ,డ్రాగన్ ఫ్రూట్, పూలు,కూరగాయలు వంటి అనేక ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు ఉన్నారని చెప్పారు. కానీ ఉద్యానశాఖ అధికారుల కొరత కారణంగా రైతులు ప్రోత్సాహకాలు,పథకాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందుకే శింగనమల కేంద్రములో ప్రత్యేక ఉద్యాన శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని,అన్ని మండలాలకు రెగ్యులర్ హార్టికల్చర్ అధికారులను నియమించాలని కోరారు. పలు ఇతర డిమాండ్లను కూడా డి. చిన్నప్ప యాదవ్ వెల్లడించారు. ఎండిపోయిన బోర్లను పునరుద్ధరించేందుకు మండలాల్లో జియాలజిస్టులను నియమించి ఉచిత బోర్లు వేయాలి. ఉద్యాన పంటలకు ఉచిత పంటల బీమా విధానం తీసుకురావాలి. బీమా ప్రీమియం ప్రభుత్వ రంగ సంస్థలే చెల్లించేలా చట్టబద్ధత కల్పించాలి. పంటలు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్‌లు, టమోటా,చీని పండ్ల ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలి. నాణ్యమైన నర్సరీ మొక్కలు, కూరగాయల నార్లు రైతులకు ఉచితంగా ఇవ్వాలి. డ్రిప్,ఎరువులు,మందులు 75% సబ్సిడీతో అందించాలి వడగండ్ల వాన,మెరుపులు, పిడుగుల వల్ల నష్టపోయిన ఉద్యాన రైతులకు విపత్తు పరిహారం ఇవ్వాలి. ఈ సమావేశంలో రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మధు యాదవ్,మండల కార్యదర్శి కె. చంద్రశేఖర్,సీపీఐ నాయకులు వెంకటరెడ్డి,రామాంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరులను ఆదుకోండి:

# ప్రభుత్వాన్ని కోరిన కౌలు రైతు సంఘం:-

### నష్టపోయిన గొర్రెల కాపరులకు ఆర్థిక సహాయం తక్షణమే ఇవ్వాలి: వీటి రామాంజనేయులు.!

### రైతులకు రక్షణ కల్పించండి.!


### మినీ గోకులం షెడ్లు మంజూరు చేయండి.!



శింగనమల,: పుట్లూరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి తలారి శ్రీనివాసులుకు చెందిన గొర్రెలు నష్టపోయిన కాపరులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజ నేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం తెల్లవారుజామున గొర్రెల కాపరి తలారి శ్రీనివాసులు కు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేయగా,దాదాపు 50 గొర్రెలు మృతి చెందాయి. ఈ దాడితో అందిన నష్టం రూ.5 లక్షల మేరగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శ్రీనివాసులు జీవనాధారంగా గొర్రెలనే నమ్ముకున్నారని,ఇలాంటి ఘటనలతో ఎన్నో కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ఇలాంటి సంఘటనల్లో బాధితులను అధికారులు పరామర్శించినప్పటికీ,నేడు వారి కోసం ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని గుర్తు చేశారు. గొర్రెలు, పాడి ఆవులు,ఎద్దుల పౌల్ట్రీ రైతులకు రాజకీయాలకు అతీతంగా మినీ గోకులం షెడ్లను మంజూరు చేయాలని,తద్వారా ఇలాంటి దాడులను నివారించ వచ్చని సూచించారు. ప్రభుత్వం బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని పుట్లూరు మండల కౌలు రైతు సంఘం కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం కమిటీ,గొర్రెల కాపారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పుత్రశోకంలోనూ సమాజ హితం కోరిన గవ్వల శివ:-

### మేనరిక వివాహాలకు దూరంగా ఉండాలంటూ సమాజ హితవు.!



శింగనమల,: శింగనమల నియోజకవర్గం, నార్పల మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త, మాజీ పాత్రికేయుడు గవ్వల శివ కుమారుడు స్నేహిత్ సాయి (19) శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. పుట్టుకతోనే గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సాయికి వైద్యులు ఎక్కువ జీవితం ఉండదని చిన్నపుడే సూచించినప్పటికీ,కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలతో అతను 19 ఏళ్లు జీవించ గలిగాడు. సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే శివ,తన కుమారుడి మరణ వార్తను పంచుకుంటూ మేనరిక వివాహాల కారణంగా కలిగే అనారోగ్య సమస్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. "మేనరిక వివాహాలు పిల్లల్లో జెనిటిక్ లోపాలకు దారి తీస్తాయి. మేము అనుభవించిన దుఃఖాన్ని మరెవ్వరూ అనుభవించకూడదు" అంటూ, ఇటువంటి వివాహాలకు సమాజం దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సాయి మృతదేహానికి పలువురు స్థానికులు నివాళులు అర్పించి,శివ కుటుంబాన్ని పరామర్శించారు.

# మద్యం షాపులపై ప్రజల్లో అసంతృప్తి:-

### వినియోగదారుల సమాచారానికి బదులుగా బెదిరింపు కాల్స్.?

### ఎక్సైజ్ శాఖ షాపుల యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదా.?

### "మద్యం దుకాణాలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలి" %-% ప్రజల డిమాండ్.?




శింగనమల,: నార్పల మండల కేంద్రంలో ఉన్న కొన్ని మద్యం దుకాణాల్లో మద్యం ధరలు నియమిత ధరలకు మించి వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలోని మూడు మద్యం షాపులు %-% సింధూర,ఆదిత్య,షిరిడీ సాయి వైన్స్‌లలో మరియు గూగూడు లోని మరొక దుకాణంలో ధరల పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోందని వినిపిస్తున్న వాదనలు. చీఫ్ రూ. 99కి బదులుగా రూ. 110కి,అడ్మిరల్ రూ. 130కి బదులుగా రూ. 140కి, మాన్షన్ హౌస్ రూ. 200కి బదులుగా రూ. 220కి విక్రయిస్తున్నట్టు సమాచారం. ఒక బాటిల్‌పై రూ. 10 నుండి రూ. 20 అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు అంటున్నారు. ఇటువంటి ధరల పెరుగుదల వల్ల మండలంలోని ప్రతి షాపు రోజుకి లక్షల్లో ఆదాయం పొందుతోందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితిని అధికార యంత్రాంగం ఎందుకు పట్టించుకోవడంలేదన్న ప్రశ్నలు స్థానికంగా కలుగ జేస్తున్నాయి. కేవలం బాటిళ్లు అమ్మడమే కాకుండా,కొన్ని షాపుల వెనుకవైపు మద్యం సేవించే వాతావరణం కనిపి స్తోందని వాదనలు. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, అయితే అధికారుల విస్మరణతో అటువంటి పద్ధతులు బహి రంగంగానే కొనసాగుతున్నాయని మండల వాసులు అంటున్నారు. అలాగే, కొన్ని మద్యం షాపుల్లో ప్రభుత్వ క్యూఆర్ కోడ్‌లు కనిపించడం లేదని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు చేయాల్సిన సమయంలో మాత్రమే కనబడే ఈ క్యూఆర్ కోడ్‌లు,మిగతా సమయాల్లో మాయం అవుతున్నాయన్నది వినిపిస్తున్న ఆరోపణ. అధిక ధరలకు మద్యం విక్రయం, నిబంధనలు పాటించకపోవడం వంటి విషయాలపై ఎక్సైజ్ శాఖ స్పందించాలని,తప్పులున్నదైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అవినీతి సమాచారాన్ని తెలియజేస్తే ఎక్సైజ్ అధికారులకు బదులుగా షాపుల యజమానుల నుంచి ఫోన్‌లు వస్తున్నాయని కొన్ని వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికైనా మద్యం షాపుల నిర్వహణపై ప్రభుత్వం,ఎక్సైజ్ శాఖ నిఖార్సయిన దృష్టి పెట్టాలని,ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ళ(ఇంకా కొన్ని అంశాలు తదుపరి సంచికలో...)



## భారతీయ పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!











ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.

భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట.

సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చుట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

## కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..? నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

## మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!


గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూ౦×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.



### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?


ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.


### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.


## జాయ సేనాపతి.. చారిత్రక కాల్పనిక నవల



కాకతీయ రాజధానిలో తిరుగుబాటు! సూత్రధారి మురారిదేవుడు!! తను ఎప్పుడూ చూడనిది, విననిది ఈ ముదిమి వయసులో చూస్తున్నాడు జాయసేనాపతి. తన బొందిలో ప్రాణం ఉండగా గణపతిదేవుని మాటకు ఎదురు ఎవ్వరు చెప్పినా బతకనివ్వనని తీర్మానించుకున్నాడు. పౌరులందరినీ ఏకం చేసి.. రాతికోట మహాద్వారం వద్దకు చేరుకున్నాడు. అక్కడున్న మురారిదేవుడు.. జాయసేనాపతిని, ఆయన వెంట ఉన్న పౌరసైన్యాన్ని చూసి తత్తరపడ్డాడు. రెండు చేతులతో కరవాలాన్ని గట్టిగా బిగించి పట్టుకున్నాడు జాయసేనాపతి. 'కాకతీయ సామ్రాజ్యంలో పుట్టిన కలుపుమొక్కను తొలగించాల్సిందే!' జీవితంలో తొలిసారి తనవారిపై.. తను ఎత్తుకుపెంచిన మేనల్లుడిపై కత్తి దూయక తప్పలేదు జాయసేనాపతికి. జాయప, మురారి.. ఇద్దరూ కత్తులతో తలపడ్డారు. ద్వారం లోపల జాయపుడు మురారితో యుద్ధం.. ద్వారం బయట రుద్రమ, మురారి సేనానులతో యుద్ధం. ప్రజలు నిబిడాశ్చర్యంతో మేనమామ, మేనల్లుళ్ల యుద్ధాన్ని చూస్తున్నారు. నాట్యకళ, యుద్ధకళ సమపాళ్లలో రంగరించిన డబ్బు ఐదేళ్ల జాయసేనాపతి మహా కౌశలం.. దుర్మార్గమూ, అర్హతలేని సింహాసనం కోసం అర్రులు చాస్తున్న కుటిలత్వమూ కలబోసిన మురారి కౌశలం ముందు గెలవలేకపోతోంది. హరిహరుణ్ని చంపిన ఉద్రేకంలో ఉన్న పురజనులు ఉద్వేగంతో మామ అల్లుళ్ల యుద్ధాన్ని ఉత్కంఠతో చూస్తున్నారు. అవతల రుద్రమ యుద్ధం.. ఇవతల జాయసేనాపతి యుద్ధం.. న్యాయంకోసం.. నీతి కోసం.. కాకతీయ సామ్రాజ్యం కోసం. పోరాడుతున్న వృద్ధ సింహం జాయసేనాపతి.. యువ దుర్మార్గం మురారిదేవుని ముందు నిలబడలేకున్నాడు. అంతా గమనిస్తున్న ప్రజలు అరిచారు. "జాయసేనాపతి.. రక్షించు.. కాకతీయ సామ్రాజ్యాన్ని రక్షించు!" "రుద్రమదేవిని రక్షించు.." "గణపతిదేవుణ్ని రక్షించు.." "కాకతీయ సామ్రాజ్యాన్ని రక్షించు" "ఆంధ్ర సామ్రాజ్యాన్ని రక్షించు" "తెలుగు సామ్రాజ్యాన్ని రక్షించు" మళ్లీ మళ్లీ అదే హోరు.. అదే పిలుపు.. ముక్తకంఠంతో.. దిక్కులు పిక్కటిల్లేలా.. ప్రజల నినాదాలు ఇస్తున్న శక్తితో ఓపిక తెచ్చుకుని వేగంగా కత్తి తిప్పుతున్నాడు జాయసేనాపతి. అప్పటికే తన కరవాలంతో ఆయన మీదికి దగ్గరగా వచ్చాడు మురారి. జాయపునికి శక్తి సరిపోవడం లేదు. పైచేయి సాధిస్తున్నాడు మురారి.. ఏదైనా చేయాలి.. హరహర మహాదేవ.. నటరాజా.. కరుణించు! హఠాత్తుగా ఏదో కొత్త శక్తి ఆవహించినట్లు చటుక్కున నడికట్టులో ఉన్న చురికను మరోచేతితో తీసి.. లిప్తపాటులో మురారి గుండెల్లో పొడిచాడు జాయపుడు. చివ్వున పొంగుతోంది రక్తం. మురారితోపాటు రక్తసిక్తం అయిపోతోంది జాయపుని శరీరం. ఏదో అయిపోతోందని.. ప్రాణాలు తనను వదలిపోతున్నట్లు గుర్తించాడు మురారి. గజగజ వణుకుతున్న చేతులను ఓపిక కూడదీసుకుని రెండు చేతులతో ఖడ్గం పట్టి ఎత్తి జాయసేనాపతి మీదికి ప్రహారం చేశాడు. అది తగలకముందే తప్పుకొని కరవాలంతో లాఘవంగా మురారి డొక్కలో గుచ్చాడు జాయపుడు. గుండెలోంచి, కడుపులోంచి ఉవ్వెత్తున రక్తం ఉబుకుతుంటే.. మురారి శరీరం నిలబడలేక తూలి, వణుకుతూ కూలిపోయింది. రెండు మూడు లిప్తలు గిలగిల కొట్టుకుని అచేతనమయ్యింది. పౌరులు వేగంగాపోయి కోట ప్రధాన ద్వారం తీశారు. పూర్తి రక్తసిక్తమైన శరీరంతో తడిసి కరవాలం పట్టి నిలబడి ఉంది రుద్రమదేవి! చుట్టూ పది పదిహేను శవాలు!! మహాద్వారం అవతల రుద్రమ.. ఇవతల జాయసేనాపతి!! శత్రువుల రక్తంతో తడిసి రొప్పుతున్న శరీరాలు.. ఒకరినొకరు చూసుకుని విజయచిహ్నంగా కత్తులు ఎత్తి పట్టారు. జనులు జయజయధ్వానాలు చేశారు. జనం ప్రవాహంలా పరుగుపరుగున వస్తున్నారు. కొందరు పిడికిళ్లు పట్టి రుద్రమదేవి వైపుగా పోతూ జయజయధ్వానాలు చేస్తున్నారు. ఆంధ్రనగరి సింహద్వారం వద్ద పిడికిళ్లు గాలితో ఎగసిపడుతుండగా.. కాకతీయ ప్రజానీకపు సింహనాదాలు మారుమోగుతున్నాయి. "కాకతీయ సామ్రాజ్యానికి.. జై..' "తెలుగు రాజ్యానికి.. జయ జయ.." "ఆంధ్ర నగరి.. జయ జయ జయ" అప్పటికి యుద్ధావేశం కొంత తగ్గింది. కాళ్ల వద్ద కింద పడి ఉన్న ముద్దుల మేనల్లుడి పార్థివ శరీరం చూడలేక కళ్లు మూసుకున్నాడు. మురారి ఊపిరి తీసిన చురకత్తిని బుగ్గకు ఆనించుకుని తలవొంచుకుని గుండెలు పగిలేలా ఏడుస్తున్నాడు మేనమామ జాయచోడ మహారాజు. రుద్రమదేవి పరుగున వచ్చి వచ్చి కత్తి పారవేసి జాయసేనాపతి కాళ్లపై పడిపోయింది రొప్పుతూ. ఆమె కన్నీరు ఆయన పాదాలను తడుపుతున్నాయి. "కాకతీయ యోధుడివి నువ్వే మామా.. నేను కాదు.. నువ్వే!!" గుండెలు పగిలేలా పెద్దపెట్టున ఏడుస్తున్నారు ఇద్దరూ.. వారితో గొంతు కలిపి ఏడుస్తోంది అనుమకొండ!! నిశ్శబ్దంగా ఉంది అంతఃపురం. విశాలమైన మందిరాలు విషాదంగా.. చెప్పలేని బాధ అంతటా వ్యాపించినట్లు.. లోలోపలి బడబాగ్ని ఏదో పెటిల్లున పగిలినట్లు.. వ్యాకులిత అంతరంగం కల్లోలితమవుతూ తల్లడిల్లిపోతున్నట్లు.. వేల శవాలు కాలుతున్న శ్మశానమేదో లోలోపల మండుతున్నట్లు.. మెల్లగా నిశ్శబ్దంగా లోపలికి వచ్చాడు జాయసేనాపతి. శరీరమంతా రక్తసిక్తం. చెయ్యరానిది చేసినట్లు.. రక్తంతో తడిసిన చేతులు, వేళ్లు వణుకుతున్నాయి. కాళ్లు స్వాధీనంలో లేవు. అయినా బలవంతంగా నడిచివచ్చినట్లు నిస్సత్తువుగా కూలబడి తల్పం వైపు చూశాడు. కుడ్యానికి శరీరాన్ని ఆనించి శూన్యంలోకి చూస్తూ గణపతిదేవుడు. నిశ్శబ్దంగా పడుకుని ఊర్ధ్వముఖంగా చూస్తోన్న నారాంబ.. ఒక్కొక్క మాటే కూడబలుక్కుంటూ ఊపిరితో కలగలిసిన అక్క నారాంబ మాటలు.. "రా జాయా! అక్కడే ఆగిపోయావేం తమ్ముడా.. నా కొడుక్కి ఎవ్వరూ శిక్ష వెయ్యకూడదని.. వేస్తే నువ్వే వెయ్యి అన్నాను. నాకు గుర్తుంది జాయా.. గుర్తుంది. 'అక్కా! నీ ఆజ్ఞను పాటించి నీ కొడుక్కి శిక్షవేశాను అక్కా!' అని చెప్పడానికి వచ్చావేమో జాయా.. ఆ శిక్ష నాకు తెలిసింది. నాకు.. తెలి.." నారాంబ ఆఖరివాక్యం పూర్తవ్వలేదు. పూర్తి నిశ్శబ్దం. భర్త గణపతిదేవుడు, తమ్ముడు జాయసేనాపతి.. ఇద్దరూ కదలలేదు. తల్పం వంక తలతిప్పి చూడలేదు. ఎవరికి వారు కుమిలికుమిలి ఏడుస్తున్న శబ్దం.. వారిద్దరికీ తప్ప మరొకరికి వినిపించడం లేదు. అన్నిటికంటే కాలం గొప్పది. దానికి విజయాలు అపజయాలు ఒక్కటే.. అన్నిటికీ మరపు అనే మందు పూసి ఊరడిస్తుంది. మురారి చేసిన రాజ్యద్రోహం, తన చేతులతో ఎత్తుకుని పెంచిన తన మేనల్లుడిని కాకతీయ రాజ్యం కోసం స్వహస్తాలతో ఆంధ్రనగరి ప్రధానద్వారం వద్ద పొడిచి చంపిన జాయసేనాపతి మహోన్నత త్యాగం.. చివరికి.. కేతకిపురం వద్ద తనపై దాడి చేసిన దుండగులతో పోరాడుతూ వచ్చి అనుమకొండ కోట మహాద్వారం బయట రాణి రుద్రమ మట్టుపెట్టడం.. గర్భశోకంతో నారాంబ మరణం.. అన్నీ కాలం రెక్కల కింద ముడుచుకుంటున్న వేళ.. రుద్రమదేవికి అధికారికంగా పట్టాభిషేకం నిర్వహించాలని గణపతిదేవుడు నిర్ణయించాడు. ఈసారి కూడా రుద్రమ అంగీకరించలేదు. "ఇంతకాలం నేను సింహాసనంపై కూర్చునే యుద్ధాలు చెయ్యలేదు. పరిపాలన చెయ్యలేదు. ఇప్పుడు మాత్రం సింహాసనం అవసరమా తండ్రీ.." "నిజమే బిడ్డా! స్పష్టమైన నిర్ణయం తీసుకోలేని మా అశక్తతను ఆ రుద్రదేవుడు కోపగించుకున్నాడేమో. ఇన్ని ఘోరాలు మేము బతికి ఉండగానే చూశాం తల్లీ. చాలమ్మా.. ఇక చాలు. ఈ ఘోరాలు ఇక చాలు!" అంతకుమించి ఏమీ అనలేక పోయాడు. వారసత్వ పోరులో మురారిదేవుడు మరణించడం తెలిసి తీవ్రంగా బాధపడ్డవాడు దేవగిరి మహాదేవుడు! కాకతీయ సామ్రాజ్య నాశనాన్ని నరనరానా కోరుకునే ఆగర్భశత్రువు దేవగిరి మహాదేవుడు! ముత్తుకూరు యుద్ధంలో గెలిచినా కూడా రాణిరుద్రమ బతికే ఉండటం.. తమ విజయానికి సహకరించిన ప్రాణమిత్రుడు మురారిదేవుడు మరణించడం.. మహాదేవుడు భరించలేకపోతున్నాడు. ఏది ఏమైనా ఆమెను తుదముట్టించాలని.. కాకతీయ రాజధాని అనుమకొండపై దండెత్తి వస్తున్నాడు. కనీస సంధివిగ్రహి మర్యాదలను కూడా తోసిరాజని మహాసైనిక పారావారంతో బయలుదేరాడు. అనుమకొండ కోటపైకి సరాసరి దాడి చేయడానికి కదలి వస్తున్నాడు. వేగులు చెప్పిన సమాచారంతో రాణి రుద్రమ కూడా అందుకు సంతోషించింది. "రా.. రా.. నీ చావు ఇక్కడ నా కోటలో ఉంది!" "సింహాసనం అధిష్టించినా లేకున్నా నువ్వే కాకతీయ సామ్రాజ్ఞివి. మా వారసురాలివి. ఆంధ్రప్రజల ధన మాన ప్రాణాలను కాపాడాల్సిన మహానేతవు, యుద్ధయోధవు నువ్వే. ఏం చేస్తావో చెయ్యి. ఇంతకాలం మనం వెళ్లి యుద్ధం చేశాం. ఇప్పుడు మనం బలహీనపడ్డామని, ఆడది పాలిస్తున్నదని, చులకనగా భావిస్తూ మనపైకే దండెత్తి వస్తున్నాడు ఆగర్భశత్రువు దేవగిరి రాజ్యపు ప్రస్తుత పాలకుడు మహాదేవుడు. ఏం చేస్తావో చెయ్యి. నిన్ను నువ్వు నిరూపించుకో! పోరాడు. చరిత్రలో నీకొక స్థానాన్ని సృష్టించుకో.." తల్పానికే పరిమితమైన చక్రవర్తి గణపతిదేవుడు కలిగించిన ఉద్వేగం రాణిరుద్రమలో ఉద్రేకమయ్యింది. తన ముఖ్య అనుచరులతో మంతనాలు జరిపింది. తదితర మహాయోధులు. స్కంధావారం నిర్మించి యుద్ధస్తంభం పాతి తాంబూలాలు ఇచ్చిపుచ్చుకుని ధర్మయుద్ధం చేయడం వేరు, స్థల దుర్గాలైన రాజధానులపై దాడిచేయడం వేరు. ఎలాంటి చర్చలు లేకుండా వచ్చి పడుతున్నాడు మహాదేవుడు. సేనానులకు, సాహిణులకు, మండడిలకు వారివారి స్థానాలను చెప్పింది. చతురంగ బలగాలతో దళాలను నిర్మించింది. ప్రజలను సమాయత్తపరచింది. అంచె దళాలను హెచ్చరించింది. కోట ద్వారాలు ఎప్పుడు మూసివేయాలో, ఎప్పుడు తెరవాలో ప్రణాళిక రచించింది. నిర్మాణంలో ఉన్న సౌకర్యాలనన్నింటినీ ఎలా ఉపయోగించుకోవాలో నగర దండనాయకులతో చర్చించి తగిన ఏర్పాట్లు చేసింది. ఆంధ్రనగరి ఓరుగల్లు నగరం ప్రణాళిక ప్రకారం నిర్మించిన మహానగరం. మూడు తరాలుగా నిర్మిస్తోన్న మహాసృష్టి. మొత్తంగా ఏడుకోటలతో బలిష్టమై దుర్భేద్యమైనది. ఇటుకకోట, కంపకోట, కంచుకోట, ఇనుపకోట, మట్టికోట, గవని కోట, రాతికోట అనే ఈ ఏడుకోటల మధ్యలో సమాజం ఉంటుంది. కోట అంటే ప్రాకారం. ప్రతి ప్రాకారం దాదాపు పది గవ్యూతుల ఆవృత్తంలో ఉంటుంది. బయటి ప్రాకారం మట్టికోట అయితే.. లోపల చివరి ప్రాకారం రాతికోట. ప్రతి ప్రాకారానికి నాలుగు ద్వారాలు, డబ్బు రెండు బురుజులు ఉన్నాయి. బురుజులపై ప్రత్యేక సైనికదళం. ఒంటరులు అంటారు వాళ్లను. ఒంటరిగా పోరాడటంలో వారు నిష్ణాతులు. అన్నిరకాల ఆయుధాలనూ ఉపయోగించగలరు. మొత్తం అన్ని ప్రాకారాలు అభేద్యమైన రక్షణ వ్యవస్థలతో ఉన్నాయి. ప్రతి కోటకు బయటవైపు అగడ్త ఉంటుంది. దానిలో ఉన్న మొసళ్లు నాలుగడుగులు ఎగిరి.. మొత్తం మనిషిని పట్టి మింగివేయగలవు. వాటిని దాటి ప్రాకారం ఎక్కడం కలలో కూడా సాధ్యం కాదు. లోపలివైపు మెట్లు ఉంటాయి. వాటి వెంట వేడినీళ్లు మరిగించే ఏర్పాట్లున్నాయి. ఆ నీటిని పట్టి శత్రువులపై పోయగల వసతులున్నాయి. అత్యంత కట్టుదిట్టమైన ఏడు ప్రాకారాలు దాటి మహారాజును పట్టి బంధించడం దేవతలరాజు ఇంద్రుడి తరం కూడా కాదు. ఎవడైనా శత్రువులాంటి వాడు లోపలికి ప్రవేశిస్తే గందరగోళమై కుక్కచావు చావడం తప్పదు. ఊహించినట్లుగానే మహా సైన్యంతో ఉప్పెనలా

# జల్ జో న హెూతా తో ఏ జగ్ జాతా జల్

రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్‌రెడ్డి సర్కారు కొలువుదీరాక కాళేశ్వరం ప్రాజెక్టుకు మకిలిపట్టింది. ఆ ప్రభుత్వం కక్షపూరితంగా ప్రాజెక్టును పండబెట్టడంతో పంటలన్నీ ఎండిపోయాయి. తత్ఫలితంగా ఈ ఏడాది సాగు విస్తీర్ణం భారీగా పడిపోయింది. పంటలు ఎండిపోయి తెలంగాణ తల్లి తల్లడిల్లుతున్నది. అన్నపూర్ణగా వెలుగొందిన రాష్ట్రం కాస్త రైతన్న కన్నీటితో, ఆకలితో అల్లాడే దుస్థితికి చేరుకున్నది. కేసీఆర్ పేరును చెరిపివేయాలనే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నది. పానీకి హర్ ఏక్ బూంద్ దేతీహై జిందగాని జల్ జో నహెూతా తో ఏ జగ్ జాతా జల్'అంటే ప్రతీ నీటి చుక్క మనకు జీవితాన్నిస్తుంది. జలం లేకపోతే జగం ఎండిపోతది, మండిపోతది' అని దీనర్థం. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన గోదావరి గురించి పెద్దాయన సుందిల్ల రాజన్న రాసిన ఓ పాట గుర్తువస్తున్నది. 'పుష్కరాలకొకసారి నీ వొడిలో స్నానమాడి పసివాన్ననుకుంటా తల్లి, జలాశయాలకు నిలయం జలచరాసుల సహవాసం పశువులు పక్షులకే కాదు జీవకోటికాధారం పుడమిని తరియింపజేసి పుష్కలంగ పారుతల్లి గోదారమ్మ ఓ గోదారమ్మ..' జీవనది పుష్కలంగా పారుతూ బంగాళాఖాతంలో కలిసి వృథా కాకుండా ప్రతీ బొట్టును ఒడిసిపట్టుకొనే దృఢసంకల్పమే ఈ పాజెక్ట్. కానీ, పుడమి ఏం పాపం జేసిందని నిర్దాక్షిణ్యంగా చుక్క చుక్క ఒడిసిపట్టుకున్న నీటిని వదిలేసిండు రేవంత్‌రెడ్డి. సహజమైన సర్వకోటి జీవరాశికి ఆధారమైన జలసంపదను నాశనం జేశాడు రేవంత్ రెడ్డి. అదీ కేసీఆర్ ఆనవాళ్లు ఉన్నాయనే గదా. రేవంత్ ప్రభుత్వానికి చేతనైతే ప్రజాపాలనలో ప్రజల యోగక్షేమాలే పరమావధి అయినప్పుడు నీళ్లిచ్చి నిరూపించుకోవచ్చు గదా ఈ రేవంత్. రైతుల ఆత్మహత్యలను ఆపాలని, ప్రజాసంక్షేమం కోసం చారిత్రక నిర్ణయంతో కేసీఆర్ నీరిచ్చారు. మరి రేవంత్ ప్రభుత్వమేం జేసింది? వ్యక్తిగత, రాజకీయ కక్ష కోసం నిండు గోదావరినే ఎండబెట్టింది కదా. దానిపై సవాలక్ష అభియోగాలు మోపుతుంది గదా. బహుళార్థ సాధక ప్రాజెక్టుల నిర్మాణాల్లో ఆటంకాలు, అవరోధాలు, విధివంచితాలు, కష్టనష్టాలు అనివార్యంగా సంభవిస్తాయనేది చరిత్ర ఎరిగిన సత్యం. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయాలను గాని, నిర్మించిన ఏ ప్రాజెక్టులను గాని పరిరక్షించి అనునిత్యం ప్రజలకు ఉపయోగంలో ఉంచే బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానిదే. కానీ, ఈ ప్రభుత్వం అలా



చేయడం లేదు. ఇది పేరుకే ప్రజాపాలన. నిజానికి అప్రజాపాలనే గాని ఇంకోటికాదు. ఓ దిక్కు పక్కరాష్ట్ర ముఖ్యమంత్రి గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి జలాలను మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం 150 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో బొల్లపల్లి వద్ద ఒక భారీ కృత్రిమ బరాజ్‌ను నిర్మించడానికి ప్రతిపాదించారు. రూ.80 వేల కోట్ల ఖర్చుతో కూడుకున్న ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కోరిన వెంటనే మోదీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు వార్తలు వస్తున్నాయి. ఏపీకి దీన్నొక గేమ్‌ఛేంజర్‌గా చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు అంతాఇంతా కాదు. కొంచెం నిగూఢంగా ఆలోచిస్తే పేరుకే 200 టీఎంసీల వరద నీళ్లని అంటున్నారు. కానీ, దీని ద్వారా ఊహించలేని జలదోపిడీ జరుగబోతుందన్నది వాస్తవం. ఒకవేళ చంద్రబాబు చెప్తున్నట్టుగానే జీబీ లింక్ పూర్తయితే ఏపీలోని నలుమూలలకు గోదావరి పరవళ్లు తొక్కుతుంది. అందుకు అవసరమైన కెనాల్ వ్యవస్థను కూడా ఎప్పుడో సిద్ధం చేసుకున్నారు. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు-మోదీ జతకట్టి మన నీటి హక్కులను హరించేందుకు విఫలయత్నం చేస్తున్నారు. ఒక జల గజ దోపిడీ. కానీ, ఏ మాటకామాట చెప్పుకోవాలి. ప్రజల ఆకాంక్షల ప్రకారం పాలన చేయడమనేది నాయకుడి లక్షణం. కానీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం మాత్రం ఇలా ఉంది. స్వరాష్ట్ర ప్రజలు నీరులేక కటకటలాడినా ఆయనకు పట్టదు. అంతేగాక, కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌కు నోటీసులు పంపుతూ, తన సీటును కాపాడుకునేందుకు ఢిల్లీకి మూటలు మోసుకెళ్లడమే తప్ప అక్కడి నుంచి చిల్లిగవ్వ తెచ్చిన దాఖలాల్లేవు.

# పని ఆవగింజంత.. ప్రచారం గుమ్మడికాయంత!



'రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనతోనే మా ప్రభుత్వం ఉన్నది. మొదటి తారీఖునే జీతాలు చెల్లిస్తున్నాం. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలూ తీసుకొచ్చాం. ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వ బాధ్యత. ఉద్యోగుల సమస్యలకు క్యాబినెట్ సమావేశంలో పరిష్కార మార్గాన్ని కనుగొంటాం' అని ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగులను నమ్మబలికారు. అంతకుముందు ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై, స్వీకరించిన విజ్ఞప్తులను మంత్రుల కమిటీకి నివేదించింది. కానీ, ఇప్పుడు ఉద్యోగులకు ఒరిగిందేమిటి? అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏల తక్షణ చెల్లింపు, మొదటి తారీఖున వేతనాలు, సప్లిమెంటరీ బిల్లులను 15 పని దినాల్లో చెల్లించడం, సీపీఎస్ విధానం స్థానంలో ఓపీఎస్, సకాలంలో డీఏ ప్రకటన, జీవో 317ను సమీక్షించడం, ఏటా వేసవిలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, ఆరు నెలల్లోపు కొత్త వేతన సవరణ కమిషన్ సిఫారసుల అమలు, అన్ని దవాఖానల్లో, అన్ని రోగాలకు వైద్య సదుపాయం అందేలా హెల్త్‌కార్డులు లాంటి అనేక హామీలను అభయహస్తం పేరిట విడుదల చేసిన మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పొందుపరిచింది. కానీ, 16 నెలలైనా డిమాండ్లపై ఉలుకుపలుకు లేదు. ఈ నేపథ్యంలో 205 ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కూడిన ఉద్యోగుల జేఏసీ 2024 ఆగస్టు 29న ఏర్పాటైంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు సహా 57 డిమాండ్లను (అందులో 12 మాత్రమే ఆర్థికపరమైనవి) ప్రభుత్వం ముందుంచింది. కానీ, ఉద్యోగులకు దక్కింది ఒక డీఏ, మిగతా ఆర్థిక డిమాండ్లను మార్చి తర్వాత పరిష్కరిస్తామనే హామీ మాత్రమే. నిజానికి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే ఆర్థిక భారం లేని 45 డిమాండ్లకు పరిష్కారం దొరికేది. వాస్తవానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 16 నెలల వరకు ఉద్యోగులు వేచిచూశారు. అయినప్పటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. ఆందోళనకు సిద్ధమైన ఉద్యోగులతో చర్చించకుండా ముఖ్యమంత్రి తన హోదాను మరచి అసహనంతో 'నన్ను కాల్చుకు తిన్నా.. కోసుకుతిన్నా, జీతాలివ్వడానికి డబ్బులు లేవు. జీతాలివ్వడం కోసం ఏ సంక్షేమ పథకాన్ని ఆపమంటారో చెప్పండి' అని ప్రకటించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని, ప్రజలకు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టే కుట్ర ఆ వ్యాఖ్యల వెనుక దాగి ఉన్నదని జేఏసీ స్పందించింది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని జేఏసీ బదులిచ్చింది. అయితే, తాజాగా క్యాబినెట్ ఆమోదించిన డిమాండ్లు ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేశాయి. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలలో ప్రస్తుతం ఒక్క డీఏ మాత్రమే చెల్లిస్తామని, ఆరునెలల తర్వాత ఏప్రిల్‌లో మరో డీఏ ఇస్తామని క్యాబినెట్ ప్రకటించింది. ప్రతినెలా రూ.700 కోట్లను ఉద్యోగుల బకాయిల చెల్లింపు కోసం విడుదల చేస్తామని చెప్పింది. ఉద్యోగి భాగస్వామ్య చెల్లింపుతో వైద్య చికిత్సలకు అనుమతిస్తూ ఆరోగ్య ట్రస్టు ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, ఇందులో ఆర్థిక భారం లేని డిమాండ్లను వెంటనే ఆమోదిస్తున్నామనే ప్రకటన లేదు. మరి అభయహస్తం హామీల సంగతేమిటి? వెంటనే మూడు డీఏలు, ఆరు నెలల్లో పీఆర్సీ, సీపీఎస్ రద్దు వంటి హామీలను క్యాబినెట్ బుట్టదాఖలు చేసిందా? అనే అనుమానాలు ఉద్యోగుల్లో మొదలయ్యాయి. 2025 జూలై, 2026 జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించే డీఏలతో కలిపి మళ్లీ 5 డీఏలు పెండింగులో ఉంటాయి. 5 డీఏలు ఏ రాష్ట్రంలోనూ పెండింగ్‌లో లేవు. డీఏ ఇవ్వడానికే బడ్జెట్ లేకపోతే ఇంకా పీఆర్సీ అటకెక్కినట్టేనా? క్యాబినెట్ చర్చలో పీఆర్సీ ప్రస్తావనే లేదు. 2023 జూలై 1 నుంచి ఇవ్వాల్సిన పీఆర్సీకి ఇప్పటికే 24 నెలలు గడిచిపోయింది. ఈ పీఆర్సీ ప్రకటనతో ఇంకెన్ని నెలలు నష్టపోవాలో? నగదు రహిత చికిత్స కోసం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ నుంచి నెలకు రూ.500 తీసుకునే ప్రతిపాదన వల్ల లాస్ట్ గ్రేడ్ ఉద్యోగులకు, పెన్షనర్లకు, గెజిటెడ్ ఉద్యోగులకు మధ్య తేడా ఉండదు. గుడ్డిలో మెల్లలాగా ఉద్యోగులు ఎదురుచూస్తున్న గరిష్ఠ పరిమితి లేని నగదు రహిత వైద్యం అందుబాటులోకి రావడం సంతోషకరం. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా అధికారులతోపాటు ఉద్యోగులతో ట్రస్ట్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగినది. ఇక నెలకు రూ.700 కోట్ల చొప్పున బకాయిలు చెల్లిస్తే రూ.11 వేల కోట్లు చెల్లించడానికి ఎన్ని సంవత్సరాలు పడతాయో ఆలోచించాలి? ప్రతి నెల ఉద్యోగులు రిటైర్ అవుతుంటారు. ఏ నెలలో రిటైర్ అయినవారికి ఆ నెలలోనే బెనిఫిట్స్ చెల్లించడం కోసం ఇంకా ఎంత కాలం ఎదురుచూడాలో? ఇచ్చేది ఆవ గింజంత, చేసుకునే ప్రచారం మాత్రం గుమ్మడి కాయంత! ప్రభుత్వం ఒక డీఏ ఇస్తూ, 2 డీఏలు ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నది. ఈ మాత్రం దానికే ఘనత వహించిన జేఏసీ హర్షం వ్యక్తం చేస్తున్నది. ప్రభుత్వానికి కృతజ్ఞతలూ చెప్పింది. ఆందోళన చేస్తారా, లేదా అన్నది స్పష్టత లేదు. ఉద్యోగుల్లో పోరాట పటిమను పెంచి, ఆందోళనను తీవ్రతరం చేయాల్సిన నాయకత్వం చేష్టలుడిగి, ఇచ్చిందే మహాభాగ్యమని సంతోషపడటం శోచనీయం. ఇప్పటికైనా జేఏసీ నాయకత్వం మేల్కొని ఉద్యోగులను పోరాట పథంలో నడిపించాలి. ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్ల సాధనలో కీలకపాత్ర పోషించాలి. లేకపోతే ఉద్యోగుల ప్రయోజనాలు అపరిష్కృతంగా ఉండి, తీవ్రంగా నష్టపోతారు.

# తక్కిన వారికైనా వివేకం వద్దా?

కాంగ్రెస్, ప్రజాస్వామిక సంప్రదాయాలు గల పార్టీ అయినప్పుడు, ముఖ్యమంత్రికి వివేకం లేకున్నా తక్కినవారికైనా ఉండనక్కరలేదా? తక్కిన అందరికీ కాకపోయినా కొందరికైనా? కొందరు మంత్రులు, కొందరు పార్టీ నాయకులకు? వీరందరికి మించి ఢిల్లీ పెద్దలకు? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు వల్ల ప్రభుత్వ పాలన భ్రష్టమవుతూ, కాంగ్రెస్ ప్రతిష్ఠ నానాటికి అడుగంటుతుండగా వీరంతా ఏమి చేస్తున్నట్టు? పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే, ఆ ముఖ్యమంత్రి అనే అతిథి పాత్రధారుని మాట ఎట్లున్నా చివరికి పార్టీతో పాటు తమ పడవ కూడా మునుగుతుందనే ప్రమాదాన్ని గ్రహించలేని వారా వీరంతా? గత ఏడాదిన్నరగా రేవంత్‌రెడ్డి పరిపాలన, వ్యక్తిగత వ్యవహరణ ఏ విధంగా ఉన్నాయో రాష్ట్ర ప్రజలతో పాటు కాంగ్రెస్ వాదులు, పార్టీ అధిష్ఠానం గమనిస్తున్న విషయమే. వారు గమనిస్తున్నారనేందుకు అనేక సూచనలు కనిపిస్తున్నాయి కూడా. మంత్రులు ఆయనతో క్యాబినెట్‌లోనే విభేదించటం, బయట తమ వారి మధ్య విమర్శించటం, ఎమ్మెల్యేలు తలలు పట్టుకోవటం, కార్యకర్తలూ పార్టీ అభిమానులైతే నిట్టూర్పులూ, ప్రజల వద్ద తాము సైతం వాపోవటం వంటివి ఈ సరికి సాధారణ దృశ్యాలైపోయాయి. రేవంత్‌రెడ్డి వంటి స్వభావం గలవారు, అధికారాన్ని ఆశ్రయించి లాభపడటం తప్ప పార్టీతో ఎటువంటి అనుబంధం లేనివర్గాలు మాత్రం ఆయన కోసం గొంతులు చింపుకొని చిందులు వేయటం కనిపిస్తున్నది. ఇక ఢిల్లీ నాయకత్వం విషయానికి వస్తే, పార్టీకి రేవంత్‌రెడ్డి ఒక గుదిబండగా మారారన్నది వారికి అర్థమైందని చెప్పేందుకు రెండే రెండు దృష్టాంతాలు మాత్రం చెప్తే సరిపోతుంది. ఒకటి, పార్టీకి మకుటం లేని మహారాజైన రాహుల్‌గాంధీ తనకు ఎన్నిసార్లు ఢిల్లీకి తిరిగినా కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవటం. ఆ స్థితి, లేదా దుస్థితి కూడా అంతకుముందు కూడా ఉండగా, ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆయన కుటుంబంతో సహా ఆహ్వానించి, తెలంగాణ భవన్‌లో చెమటలు కక్కుతూ ఎదురుచూస్తుండిన ముఖ్యమంత్రికి ఆహ్వాన తిరస్కార సత్కారం చేయటం పుండు మీద కారం చల్లినట్టు చేసింది. ఆయనకు గల గౌరవం, స్థానం ఎటువంటివో ప్రజలకు సరేసరి కాగా, కాంగ్రెస్‌లో ఆబాలగోపాలానికి ఇన్నాళ్లలో మరెప్పుడూ లేనంతగా కొట్టవచ్చినట్టు అర్థమైంది. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలోనూ తన మాట చెల్లలేదు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టెడ్ కంపెనీల స్టాక్ సూచీల ఎగుడు దిగుడులు మనకు రోజువారీగా రిపోర్టు అయినట్టు, నాయకుల స్టాక్ సూచీలు తెలిసే పద్ధతి లేదుగానీ, ఉండి ఉంటే ఆ రోజున రేవంత్ రెడ్డి సూచీ ఎంత పతనమైందో తెలిసేది. పాశ్చాత్య దేశాలలో 'ప్యూ' (పీఈడబ్ల్యూ) వంటి ప్రజాభిప్రాయ సేకరణ సంస్థలు ప్రతి ముఖ్యమైన అంశంపై, పరిణామంపై ఎప్పటికప్పుడు సేకరణలు జరిపి ఫలితాలను ప్రకటిస్తుంటాయి. భారతదేశంలో రకరకాల సంస్థలు అనేకం ఉన్నాయి. ఎన్నికలతో సంబంధం గలవి



కూడా ఉన్నాయి. కానీ, ఎందువల్లనో 'ప్యూ' తరహావి లేవు. ఉండినట్టయితే, రేవంత్ రెడ్డి స్టాక్ ఆ రోజున ఎంత పతనమైందో తెలిసేది. అసాంఘిక శక్తుల వ్యక్తిత్వాలు ఎప్పుడైనా బలమైనవే అయినట్టు, రేవంత్‌రెడ్డి వంటి నేపథ్యం గల రాజకీయ నాయకులలోనూ అటువంటి బలం కనిపిస్తుంటుంది. తమ వల్ల ప్రభుత్వానికి, పార్టీకి, ప్రజలకు ఎన్ని నష్టాలు జరిగినా, ఎన్ని విమర్శలు వచ్చినా, రేవంత్‌రెడ్డి వంటివారు తమను తాము మార్చుకోకపోవటం, లేదా మార్చుకోలేకపోవటం అటువంటి వ్యక్తిత్వాలకు గల బలంలోని బలహీనత. ఇక్కడ అర్థం కావలసిన విషయాలు రెండున్నాయి. అటువంటి బలం కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రత్యేక పరిస్థితిలో అవసరమైంది. తెలంగాణలో పార్టీ వరుసగా రెండు సార్లు అధికారంలోకి రాలేకపోయిన సమయంలో, రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులలో ఒక దాదా వలె మాట్లాడి ప్రవర్తించి అధికారం ఆశ కల్పించగల వారు ఎవరూ కనిపించలేదు అధిష్ఠానానికి. హిమాచల్, కర్ణాటక తర్వాత ఇంకొక రాష్ట్రంలోనైనా అధికారం రాకపోతే పరువు నిలిచేటట్టు లేదు. అందుకోసం 'ఎటువంటి' వాడైనా సరేననుకున్నారు. అట్లా అనుకోవటానికి, రేవంత్ రెడ్డి తరహా 'బలా'నికి సరిపోయింది. అందుకు అలవిగాని హామీలను హిమాచల్, కర్ణాటక తరహాలో తోడు చేసుకున్నారు. అంతవరకు అంతా బాగున్నది. లక్ష్యం నెరవేరింది. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి పరిపాలన, వ్యక్తిగత వ్యవహరణ సవ్యంగా ఉండినట్టయితే ఎవరికీ ఏ సమస్య ఉండకపోయేది. రెండవ కోణం రుణాంశ అయినందున మొదటి కోణపు ధనాంశను నెగెట్ చేసి శూన్యస్థితికి నెట్టివేసింది.. కానీ ఆయన దిద్దుబాటుకు బదులు మరింత రెచ్చిపోయారు. పైన చెప్పుకొన్న తరహాలో ఆయన వంటి వ్య క్తిత్వం గలవారు సర్వసాధారణంగా అనుభవాల ను బట్టి దిద్దుబాటు చేసుకునే బదులు మరింత రెచ్చిపోతుంటారు. తమ 'బలా'నికి అదే నిదర్శనమని నమ్ముతారు. మానసికతలు, వ్యక్తిత్వాల రీ త్యా ఇటువంటి వారు ఒక తరగతి. వారు ఒక వయసు తర్వాత మారటం చాలా అరుదు. రేవం త్ ఇక మారడని కాంగ్రెస్ వారే అంటున్నారు. అందువల్ల, నిర్ణయించుకోవలసింది వారి ఉనికికి బాధ్యులైనవారు. మరొక విధంగా చెప్పాలంటే వారిని భరించేవారు. ప్రజలను ఎక్కడ కదిలించినా ఒక్క రోజు కూడా భరించలేమని అంటున్నారు. ఇంకా మూడేండ్లు భరించాలా అని బాధపడుతున్నారు. నిర్ణయం అంతవరకు వారి చేతుల్లో లేదు. కానీ, పార్టీ చేతిలో ఉంది. ఉద్దేశం తనను తప్పించాలని కాదు. కానీ, సరిదిద్దాలని. ఆయన తనను తాను సరిదిద్దుకోనప్పుడు, కనీసం అటువంటి ఆలోచనైనా ఉన్నట్టు కనిపించనప్పుడు, ఆ బాధ్యతను పార్టీ తీసుకోక తప్పదు. పార్టీ అనే మాటలోకి మంత్రివర్గ సభ్యులు, పీసీసీ, సీనియర్ నాయకులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానుల నుంచి అంతిమంగా ఏఐసీసీ నాయకత్వం వరకు వస్తారు. వివేకం రేవంత్‌రెడ్డికి లేకపోయినా, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా తక్కినవారికైనా ఉండాలి. కానీ, కనిపిస్తున్నదేమంటే, పైన అన్నట్టు కొందరు రేవంత్‌రెడ్డి వల్ల, పార్టీ అధికారంలో ఉండటం వల్ల కలిగే రకరకాల ప్రయోజనాలు పొందటం కోసమని అసలేమీ మాట్లాడటం లేదు, లేదా తనకు మద్దతుగా గొంతులు చించుకొని చిందులు వేస్తున్నారు. కొందరు రేవంత్‌రెడ్డి ఎంత అప్రతిష్టపాలై తొందరగా పోతే తమకంత అవకాశాలు వస్తాయనుకుంటున్నారు. కొందరు జనాంతికంగా మాట్లాడుకోవడం తప్ప మౌనం వహిస్తున్నారు. ఢిల్లీ నాయకులేమో ఈయన వల్ల కలిగే ప్రయోజనాల కారణంగా సగం సగం మాట్లాడటం, తమ నిరసనను సగం సగం చూపడం తప్ప, విషయం చేయి దాటకుండా ఉండేందుకు, చివరికి పుట్టి మునగకుండా జాగ్రత్త పడటానికి చేయవలసిందేమిటో చేయడం లేదు. సాధారణ ప్రజల్లో అనేకులు మాత్రం, రేవంత్‌రెడ్డి ఇట్లాగే ఉండాలని, మళ్లీ ఎన్నికల దాకా పాలించాలని, అట్లయితేనే తను, కాంగ్రెస్ పార్టీ కూడా చిత్తు చిత్తుగా ఓడటం ఖాయమవుతుందని కోరుకుంటున్నారు. మరొక స్థాయిలో ఆలోచిస్తే, 140 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీలో నాయకులను, ముఖ్యమంత్రులను, చివరికి ప్రధానమంత్రులను, ఏఐసీసీ అధ్యక్షులను కూడా విమర్శలతో, అవసరమైన చర్యలతో క్రమశిక్షణలో పెట్టిన గొప్ప సంప్రదాయం ఉంది. ఇందిరాగాంధీ కాలం నుంచి అది జాతీయ స్థాయిలో భంగపడింది. ఆ తర్వాత పార్టీ బలహీనపడి అధికారాన్ని కోల్పోతూ, చీలుతూ కొత్త దశ ఆరంభమైంది. రాష్ట్రాల్లో పార్టీని గెలిపించగలవారి మాటకు దాదాపు ఎదురులేకుండా పోయింది. నిధుల సేకరణకు కూడా వారే ఆధారం కావడంతో వారు మరింత బలవంతులయ్యారు. ఇవే అనుపాతాల్లో కేంద్ర నాయకత్వాలు బలహీనపడసాగాయి. రేవంత్‌రెడ్డి వంటి వారిని అనీ అనలేని పరిస్థితి ఎదురుకావడం వెనుక ఈ పరిస్థితులన్నీ ఉన్నాయి. అవెట్లున్నా అంతిమ విశ్లేషణలో వివే కం లేని తనం వివేకం లేకపోవడమే. కాంగ్రెస్ స్లో మోషన్ ఆత్మహత్యకు అదీ ఒక కారణం.

# 'నామినీలు తప్పనిసరి'




బ్యాంక్ ఖాతాలతోపాటు డిపాజిట్ ఖాతాలు, లాకర్లు ఇక నుంచి కచ్చితంగా నామినీలు తప్పనిసరి చేయాలని బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ తాజాగా ఆదేశించింది. దేశవ్యాప్తంగా అత్యధిక స్థాయిలో బ్యాంక్ ఖాతాలకు నామినీలు లేరని, వెంటనే పాత, కొత్త ఖాతాలకు కచ్చితంగా నామినీ ఉండాల్సిందేనని శుక్రవారం ఆదేశించింది. డిపాజిటర్ మరణించిన వారి కుటుంబీలకు ఆయా డిపాజిట్లను సమర్పించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్య రాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో చాలా డిపాజిట్ ఖాతాలకు నామినీలు లేరని సెంట్రల్ బ్యాంక్ గుర్తించింది. మరోవైపు, బ్యాంక్ ఖాతాకు సంబంధించి లావాదేవీలకోసం '1600ఎక్స్ఎక్స్' ఫోన్ నంబర్‌ను వినియోగించుకోవాలని బ్యాంకులకు సెంట్రల్ బ్యాంక్ సూచించింది. ఆర్థిక మోసాలను నియంత్రించడానికి ఈ సరికొత్త నంబర్‌ను ప్రవేశపెట్టింది ఆర్బీఐ. అలాగే ప్రమోషనల్ కోసం బ్యాంకులు, ఇతర రెగ్యులేటెడ్ సంస్థలు 140ఎక్స్ఎక్స్ నంబర్‌ను వినియోగించుకోవాలని సూచించింది.

# ఈవీ రేసులో సుజుకి ఎక్స్‌పోలో ఈ-యాక్సెస్ ఇవీ స్పెషిఫికేషన్స్





ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ఎలక్ట్రిక్ వెహికల్స్ రేసులోకి ఎంటరైంది. తాజాగా ఈ-యాక్సెస్ స్కూటర్ ఆవిష్కరించింది. దాంతోపాటు భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో తొలి రోజు న్యూ యాక్సెస్ 125 స్కూటర్, గిక్సర్ ఎస్ఎఫ్ 250 ఫ్లెక్స్ ఫ్యుయల్ మోటారు సైకిల్ ఆవిష్కరించింది. 3.07కిలోవాట్ల ఎల్ఐపీ బ్యాటరీతో వస్తున్న ఈ-యాక్సెస్ స్కూటర్ సింగిల్ చార్జింగ్‌తో 95 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటలకు 71 కి.మీ దూరం వెళుతుంది. పోర్టబుల్ చార్జర్ సాయంతో 6.42 గంటల్లో, ఫాస్ట్ చార్జర్‌తో 2.12 గంటల్లో చార్జింగ్ అవుతుంది. రెండు రైడింగ్ మోడ్స్, మూడు కలర్ ఆప్షన్లలో లభిస్తుందీ స్కూటర్. దీని ధర రూ.1.20 లక్షల నుంచి రూ.1.40 లక్షల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఎకో, రైడ్ ఏ, రైడ్ బీ మోడ్స్‌లో లభిస్తుందీ స్కూటర్. సైడ్ స్టాండ్ ఇంటర్ లాక్ సిస్టమ్ టిప్ ఓవర్ డిటెక్షన్, కీ ఫ్యాబ్ బేస్డ్ రిమోట్ వెహికల్ లాకింగ్ / అన్ లాకింగ్, మల్టీ ఫంక్షన్ స్టార్టర్ స్విచ్, కలర్ టీఎఫ్‌టీ ఎల్‌సీడీ స్క్రీన్, సుజుకి రైడ్ కనెక్ట్ ఈ-యాప్ ద్వారా స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీ ఉంటుంది. త్రీ డ్యుయల్ టోన్ కలర్ ఆప్షన్లు %-% మెటాలిక్ మ్యాట్ బ్లాక్ నం.2/ మెటాలిక్ మ్యాట్ బోర్డియక్స్ రెడ్, పెరల్ గ్రేస్ వైట్ లేదా మెటాలిక్ మ్యాట్ ఫిబ్రోయిన్ గ్రే, పెరల్ జేడ్ గ్రీన్ లేదా మెటాలిక్ మ్యాట్ ఫిబ్రోయిన్ గ్రే కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో ఆవిష్కరించిన తర్వాత దీని ధరను ప్రకటిస్తామని సుజుకి మోటార్ ఇండియా తెలిపింది.

# విప్రోలో 12 వేల ఉద్యోగాలు

దేశంలో నాలుగో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ విప్రో భారీ స్థాయిలో ఫ్రెషర్లను నియమించుకోవడానికి సిద్ధమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 10-12 వేల మంది ఫ్రెషర్లను రిక్రూట్ చేసుకోనున్నట్లు ప్రకటించింది. గడిచిన రెండు త్రైమాసికాలుగా భారీ స్థాయిలో ఉద్యోగులను నియమించుకున్న సంస్థ..మూడో త్రైమాసికంలో 1,157 మంది సిబ్బంది తగ్గారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,32,732కి పరిమితమైనట్లు ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రతి త్రైమాసికంలో 2,500-3,000 మంది ఫ్రెషర్లు ఆన్‌బోర్డ్‌లో ఉంటున్నారని కంపెనీ మానవ వనరుల ప్రతినిధి సౌరభ్ గోవిల్ తెలిపారు. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,354 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన లాభంతో పోలిస్తే 24.4 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం స్వల్పంగా పెరిగి రూ.22,319 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది.

# స్పోర్టీ లుక్‌తో కియా ఈవీ6.. బుకింగ్స్ షురూ..ధరెంతంటే..?!



ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా ఇండియా శుక్రవారం భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 లో కియా తన న్యూ ఈవీ6 కారును ఆవిష్కరించింది. న్యూ ఈవీ6 కార్ల కోసం బుకింగ్స్ కూడా ప్రారంభం అయ్యాయి. ఈ కారు ధర రూ.60.97 లక్షల నుంచి రూ.65.95 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉంటుందని తెలుస్తోంది. తొలిసారి 2022లో ఈవీ6 (%జుఎ%6) కారును కియా ఆవిష్కరించింది. తాజాగా రీ ఫ్రెష్డ్ వర్షన్ పలు మార్పులతో తీసుకొస్తున్నది. గతేడాది మే నెలలో అప్‌డేటెడ్ వర్షన్ కారు దక్షిణ కొరియాలో ఆవిష్కరించింది. న్యూ బ్యాటరీ ఆప్షన్‌తోపాటు ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, ఫీచర్లు జత చేశారు. దేశీయంగా కంప్లీట్‌లీ బిల్ట్ యూనిట్ (సీబీయూ)గా లభిస్తుంది. అప్‌డేటెడ్ కియాఈవీ6 కారు అడాస్ 2.0, 27 అడ్వాన్స్ సేఫ్టీ, డ్రైవర్ అసిస్టెన్స్ ఫీచర్లతో వస్తోంది. సిటీలో ప్రయాణానికి వీలుగా ఫ్రంట్ కొల్లిషన్ అవాయిడెన్స్ అసిస్ట్ (ఎఫ్‌సీఏ), పెడెస్ట్రెయన్, సైకిలిస్ట్, జంక్షన్ టర్నింగ్ సినారియోస్, న్యూ లేన్ చేంజ్ అసిస్ట్, ఏవాసింగ్ స్టీరింగ్ అసిస్ట్ వంటి ఫీచర్లు ఉంటాయి. ఈవీ కొల్లిషన్ సేఫ్టీ, స్ట్రక్చరల్ రిజిడిటీ, ప్రయాణికుల రక్షణను మెరుగు పరుస్తాయి. స్పోర్టియర్ డిజైన్‌తో ఈవీ6 వస్తోంది. స్టార్ మ్యాప్ లైటింగ్ విత్ కనెక్టెడ్ డీఆర్ఎల్స్, జీటీ-లైన్ ఫ్రంట్ బంపర్, గ్లోసీ 19-అంగుళాల వీల్స్, స్టార్ మ్యాప్ ఎల్ఈడీ రేర్ ల్యాంప్స్ ఉంటాయి. డబుల్ డీ-కట్ స్టీరింగ్ వీల్‌తోపాటు ప్రీమియం క్యాబిన్ ఉంటుంది. అప్‌డేటెడ్ కియాఈవీ6 కారు రీ డిజైన్డ్ ఫ్రంట్ గ్రిల్లె, రీఫ్రెష్డ్ లుక్ బంపర్ ఫీచర్లు, న్యూలీ 20-అంగుళాల స్టైల్డ్ బ్యాక్ అండ్ 19- సిల్వర్ అల్లాయ్ వీల్స్‌తో వస్తోంది. రేర్‌లో స్లీక్ ఫుల్ విడ్త్ ఎల్ఈడీ లైట్ బార్ ఉంటాయి. 84కిలోవాట్ల బ్యాటరీ వస్తున్న కియా ఈవీ6 కారు సింగిల్ చార్జింగ్‌తో 650 కి.మీ పై చిలుకు దూరం ప్రయాణిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 325 పీఎస్ పవర్, 605 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఆల్ట్రా ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతుగా ఉంటుందీ కారు. 350కిలోవాట్ల డీసీ చార్జర్ సాయంతో కేవలం 18 నిమిషాల్లో 10-80శాతం చార్జింగ్ అవుతుంది.

**కియా ఈవీ9 ప్రదర్శన**

కియా ఇండియా తన ఫ్లాగ్ షిప్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారు ఈవీ9 (%జుఎ%9) ని కూడా ప్రదర్శించింది. 99.8 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్, ఆల్ట్రా ఫాస్ట్ చార్జింగ్ సామర్థ్యం, సింగిల్ చార్జింగ్‌తో 561 కి.మీ దూరం ప్రయాణించగల సామర్థ్యం ఉంటుంది. కియా కనెక్ట్ 2.0, ఓవర్ ది ఎయిర్ (ఓటీఏ) అప్డేట్స్, ఫ్యూచరిస్టిక్ డిజిటల్ డిజైన్, 27 అడాస్ ఫీచర్లు, 10- ఎయిర్ బ్యాగ్ సిస్టమ్ ఉంటాయి. వీటితోపాటు కియా సిరోస్, కియా ఇండియా ఈ %-% విజన్ కాన్సెప్ట్ ప్రదర్శించింది.

# మార్కెట్లోకి హీరో ఎక్స్‌పల్స్ 210.. రూ.1.75లక్షలు..!



ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ హీరో మోటో కార్ప్ భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో శుక్రవారం తన హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్‌ని ఆవిష్కరించింది. దీని ధర రూ.1,75,800 పలుకుతుంది. ఎక్స్‌పల్స్200 మోటార్ బైక్ స్థానే ఎక్స్‌పల్స్ 210 మోటారు సైకిల్‌ను ఆవిష్కరిస్తున్నారని భావిస్తున్నారు. తొలిసారి గతేడాది ఈఐసీఎంఏ-2024లో ఈ మోటార్ సైకిల్ ఆవిష్కరించారు. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ న్యూ210సీసీ, లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఇది గరిష్టంగా 24.6బీహెచ్‌పీ విద్యుత్, 20.7ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తోంది. జాతీయ రహదారులు, నగరాల్లో ఈ మోటారు సైకిల్ బాగా పని చేస్తుంది. ప్రస్తుత జనరేషన్ మోటార్ సైకిల్‌కంటే స్మూత్‌నెస్, ఫిట్‌నెస్‌తో ఉంటుంది. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ సర్క్యులర్ ఎల్ఈడీ యూనిట్, ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్లు, న్యూ ట్రాన్స్‌పరెంట్ విజర్, డ్యుయల్ స్పోర్ట్ డిజైన్, బీక్ లైక్ ఫ్రంట్ గార్డ్, ఫ్లాట్ సీట్, నకిల్ గార్డ్స్ వంటి ఫీచర్లు ఉంటాయి. టర్న్ బై టర్న్ నేవిగేషన్, కాల్ అలర్ట్స్ నోటిఫికేషన్ల కోసం స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీతోపాటు 4.2 అంగుళాల టీఎఫ్‌టీ కన్సోల్, ఎల్ఈడీ ఇల్యూమినేషన్ ఉంటాయి. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ లాంగ్ ట్రావెల్ ఫ్రంట్ ఫోర్క్స్, మనోసాక్ ఉంటాయి. ఫ్రంట్‌లో 210ఎంఎం సస్పెన్షన్ ట్రావెల్ ఫోర్క్, రేర్‌లో 205 ఎంఎం బ్రేక్ ఉంటాయి. ఫ్రంట్ అండ్ రేర్‌లో డిస్క్ బ్రేక్ డ్యూటీస్ ఉంటాయి. ఆఫర్ మీద స్విచ్చబుల్ డ్యుయల్ చానెల్ యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, 220ఎంఎం అండ్ అడ్జస్టబుల్ హ్యాండిల్ బార్ ఉంటుంది.

# జ్యువెల్లర్లూ వ్యాపారుల నుంచి డిమాండ్ ఆల్‌టైం గరిష్టానికి బంగారం ధరలు



దేశీయ బులియన్ మార్కెట్లో స్థానికుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో వరుసగా మూడో రోజు బంగారం ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 వృద్ధి చెంది రికార్డు గరిష్ట స్థాయికి చేరువైంది. శుక్రవారం తులం బంగారం ధర రూ.82,000 పలికింది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,300 వద్ద స్థిర పడింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర వరుసగా మూడో రోజూ రూ.700 వృద్ధితో 81,600 ముగిసింది. గురువారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.80,900 వద్ద స్థిర పడింది. మరోవైపు, శుక్రవారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ. 93,500 వద్ద ముగిస్తే, బుధవారం రూ.94,000 వద్ద స్థిర పడింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో బలహీన ధోరణులు నెలకొన్నా, దేశీయంగా జ్యువెల్లర్లు, వ్యాపారుల నుంచి అధిక డిమాండ్ ఉండటంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం ధర రూ.424 (0.54 శాతం) తగ్గి రూ.78,802 వరకూ పెరిగి ముగింపు సమయానికి రూ.78,800లకు చేరుకుందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ అనలిస్ట్ ఉపాధ్యక్షులు జతిన్ త్రివేది చెప్పారు. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతోపాటు ద్రవ్యోల్బణంతోపాటు అమెరికా డేటా పాజిటివ్‌గా ఉండటంతో బంగారం ధర పెరుగుదలపై ఆశలు పెరిగాయన్నారు. ఎంసీఎక్స్‌లో శుక్రవారం కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.1,093 (1.18 శాతం) తగ్గి రూ.91,710 పలికింది. అంతర్జాతీయంగా, కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 21.10 డాలర్లు (0.77 శాతం) తగ్గి 2,729.80 డాలర్లకు చేరుకుంది. యూఎస్ హౌసింగ్ అండ్ ఇండస్ట్రీయల్ ప్రొడక్షన్ డేటా రానున్న నేపథ్యంలో ఔన్స్ బంగారం ధర 2,750 డాలర్ల దిగువకు పడిపోయిందని కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ కాయ్నాత్ చెయిన్‌వాలా తెలిపారు. ఎకనమిక్ డేటా బలహీన పడితే ఈ ఏడాది మూడు లేదా నాలుగు సార్లు వడ్డీరేట్లు తగ్గించే అవకాశం ఉందని యూఎస్ ఫెడ్ రిజర్వ్ గవర్నర్ క్రిస్టోఫర్ వాలర్ చెప్పారు. వడ్డీరేట్లు తగ్గితే బంగారం ధరలు పెరుగుతాయన్నారు. మరోవైపు, కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో 1.47 శాతం తగ్గి ఔన్స్ వెండి ధర 31.26 డాలర్లకు చేరుకుంది.

# భారీగా పతనమైన ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 625.871 బిలియన్ డాలర్లకు పరిమితం



భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు భారీగా తగ్గాయి. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు 8.714 బిలియన్ డాలర్లు పతనమై 625.871 బిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆర్బీఐ శుక్రవారం తెలిపింది. ఈ నెల మూడో తేదీతో ముగిసిన వారంలోనూ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 5.693 బిలియన్ డాలర్లు పతనమై 634.585 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ వెల్లడించింది. గత కొన్ని వారాలుగా ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. అంతర్జాతీయంగా ఫారెక్స్ మార్కెట్లో అనిశ్చితి నెలకొన్నప్పుడు రూపాయి విలువ పతనం కాకుండా ఆర్బీఐ బహిరంగ మార్కెట్లో డాలర్లు విక్రయిస్తున్నది. 2024 సెప్టెంబర్ నెలాఖరులో ఫారెక్స్ రిజర్వు నిల్వలు రూ.704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకాయి. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారిన్ కరెన్సీ అసెట్స్ 9.469 బిలియన్ డాలర్లు తగ్గిపోయి 536.011 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. బంగారం రిజర్వు నిల్వలు 792 మిలియన్ డాలర్లు క్షీణించి 67.883 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్ఎస్).. 33 మిలియన్ డాలర్లు పడిపోయి 17.781 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 4 మిలియన్ డాలర్లు పతనమై 4.195 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయని ఆర్బీఐ వెల్లడించింది.

# ఇన్ఫోసిస్ నారాయణ మూర్తికి షాక్ భారీగా తగ్గిన సంపద



వారానికి 70 గంటల పని దినాన్ని సిఫార్సు చేసిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి శుక్రవారం భారీ నష్టాన్ని చవిచూశారు. ఇన్ఫోసిస్ లిమిటెడ్ షేర్లలో దాదాపు 6% పతనమయ్యాయి. ఈ క్రమంలో ఇతర ఐటీ రంగ స్టాక్‌లు, సెన్సెక్స్, నిఫ్టీ వంటి కీలక సూచీలపై ప్రభావం చూపడమే కాకుండా, కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుటుంబ సభ్యుల సంపదపై కూడా ప్రభావం పడింది.

**ఈ కారణంగా..**

ఇదే సమయంలో బీఎస్ఈలో ఇన్ఫోసిస్ షేర్లు 5.89% తగ్గి రూ. 1,812.70 వద్ద ముగిశాయి. కంపెనీ బలమైన 3 ఫలితాలను నమోదు చేసిన తర్వాత ఈ తగ్గుదల కనిపించింది. ఇందులో 1.7% ఆదాయ వృద్ధి ఉంది. అయితే విశ్లేషకుల ప్రకారం ఈ వృద్ధి ప్రధానంగా పాస్-త్రూ ఆదాయం, ఇన్-ఆర్గానిక్ సహకారం నుంచి వచ్చిందని నమ్ముతున్నారు. అయితే ప్రధాన వ్యాపారంలో మాత్రం ఎటువంటి వృద్ధి కనిపించలేదు. ఇన్ఫోసిస్ తన ఉత్పత్తుల స్థాయిని పెంచేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, నూతన వ్యాపార ఒప్పందాలు లేకపోవడం, పెట్టుబడిదారులలో అనిశ్చితి కలిగించడం, భారీగా వృద్ధి అవకాశాలు లేకపోవడం వంటి విషయాలు ఇన్ఫోసిస్ పెట్టుబడులకు ప్రతికూలంగా మారాయి.

**ఎంత తగ్గిందంటే..**

సెప్టెంబర్ త్రైమాసికం చివరి నాటికి మూర్తి కంపెనీలో 0.40% వాటాను కలిగి ఉండగా, ఆయన భార్య సుధా మూర్తి 0.92% వాటాను కలిగి ఉన్నారు. ఆయన కుమారుడు రోహన్ మూర్తి, కుమార్తె, మాజీ బ్రిటిష్ ప్రధాన మంత్రి రిషి సునక్ భార్య అక్షత మూర్తి వరుసగా 1.62%, 1.04% వాటాను కలిగి ఉన్నారు. ఆయన మనవడు ఏకగ్రహ మూర్తి కూడా 0.04% వాటాను కలిగి ఉన్నాడు. ఈ క్రమంలో మూర్తి కుటుంబం మొత్తం 4.02% వాటాను కలిగి ఉంది. దీని విలువ గురువారం దాదాపు రూ. 32,152 కోట్లు ఉండగా, శుక్రవారం షేర్లు పడిపోయిన తర్వాత ఇది రూ. 30,300 కోట్లకు పడిపోయింది. ఫలితంగా కుటుంబ సంపదకు రూ.1,850 కోట్లు తగ్గిపోయింది.

**క్షీణత ఎందుకు సంభవించింది?**

3లో పెద్ద ఒప్పందాలు లేకపోవడం, 26లో రెండంకెల వృద్ధి అవకాశాలపై అనిశ్చితి పెట్టుబడిదారుల ఆందోళనలను పెంచింది. ఈ నేపథ్యంలో 25 కి మెరుగైన ఆదాయ మార్గదర్శకత్వం ఉన్నప్పటికీ, 4లో కాలానుగుణ బలహీనత, మూడో పక్ష ఆదాయాలలో క్షీణత వచ్చింది. దీంతో ఇది ఖర్చు తగ్గించే ఒప్పందాలపై ప్రభావం చూపిందని ఇన్ఫోసిస్ యాజమాన్యం తెలిపింది. అయితే వారు ప్రస్తుతం, రిటైల్ రంగాలలో మెరుగుదల సంకేతాలను చూస్తున్నారు. ఇది భవిష్యత్తులో కంపెనీ పనితీరును మెరుగుపరుస్తుందని చెప్పవచ్చు. ఈ రెండు రంగాలలో జాగ్రత్తగా పెరుగుదల ఉంటుందని అంచనా వేసింది. అలాగే విచక్షణా వ్యయంలో పెరుగుదల, బహుళ పరిమాణ రంగాలలో పెరుగుదల భవిష్యత్తులో కంపెనీ పనితీరును మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com